నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
మంగళవారం | నవంబర్ 12, 2024 | www.navatelangana.com

సర్వేను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి : ఆర్డీఓ శ్రీదేవి

నవతెలంగాణ-మర్రిగూడ



సమగ్ర కుటుంబ సర్వేను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆర్డీఓ శ్రీదేవి అధికారులకు సూచించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీఓ రవికుమార్, ఏపీఎం ప్రభాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్,తదితరులు పాల్గొన్నారు.

పోలీసు బందోబస్తు మధ్య ధాన్యం కొనుగోళ్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణ పరిసర ప్రాంతాల రైస్ మిల్లులకు ధాన్యం ట్రాక్టర్లు వందలాదిగా తరలిరావడంతో నల్గొండ రోడ్డు ,కోదాడ రోడ్డు ,సాగర్ రోడ్డు ధాన్యం ట్రాక్టర్లతో నిండిపోయింది. దీంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుండడంతో డివిజన్ పరిధిలోని అన్ని స్టేషన్ల నుంచి పోలీసులను ప్రతి మిల్లు వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి సోమవారం ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ రైతులు సమన్వయంతో మిల్లుల వద్ద ధాన్యం అమ్ముకొని వెళ్లాలని సూచించారు. రోడ్ల వెంట క్యూ లైన్ పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ వీరబాబు ఎస్ఐలు వెంకటేశ్వర్లు, కృష్ణయ్య ,తదితరులు పాల్గొన్నారు.



తెల్లబోతున్న.. పత్తి రైతులు

ఆరుగాలం శ్రమించి, కష్టపడి పండించినా పంటకు మద్దతు ధర గగనంగా మారింది. విధిలేని పరిస్థితిలో పత్తి రైతులు ప్రయివేటు వ్యాపారుల మాటలు నమ్మి తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసినా తేమపేరుతో ఆంక్షలు విధిస్తుండటంతో విధిలేని పరిస్థితిల్లో రైతులు పత్తిని వ్యాపారులు చెప్పిన రేటుకే విక్రయించే పరిస్థితి నెలకొంది. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడి కూడా వెళ్లకపోవడంతో తెచ్చిన అప్పులు తీర్చేదెలా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- తెల్లబంగారానికి దళారుల బెడద
- సాగర్ నియోజకవర్గంలో పత్తి రైతుల ఇబ్బందులు
- తూకాల్లో మోసం
- తేమ పేరుతో తక్కువ ధరకు కొనుగోలు

నవతెలంగాణ-పెద్దవూర

ఈ ఏడాది వర్షాలు కురవడంతో సాగర్ నియోజకవర్గంలో 45,894 ఎకరాల్లో పత్తి సాగుచేశారు. కానీ ఆగస్టు నెలలో వర్షాలు ఎక్కువగా కురవడంతో పత్తిచేలకు ఎర్ర తెగులు రావడంతో దిగుబడి తగ్గింది. పత్తి తీసే సమయానికి తుపాన్‌తో కూడిన వర్షాలు కురుస్తుండటంతో పత్తి తడిసింది. పత్తిని ఆరబెట్టి విక్రయాలు చేద్దామంటే సీసీఐ కేంద్రాల్లో తేమ పేరుతో ఆంక్షలు విధిస్తున్నారు. విధిలేని పరిస్థితిలో దళారులకు క్వింటాకు రూ.5500 నుంచి 6 వేల వరకు విక్రయిస్తున్నారు.

తూకాల్లోనూ మోసం

పత్తి రైతులను తూకాల్లోనూ వ్యాపారులు మోసం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తూనికలు, కొలతలు, రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో ధ్రువీకరణ చేయని తూకాల యంత్రాలను వాడుతూ మోసం చేస్తున్నారు. ఇటీవల తూనికల, కొలతలశాఖ జిల్లా అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో నాంపల్లి, చండూరు, మునుగోడు మండలాలోని పలు గ్రామాల్లోని తనిఖీలు నిర్వహించి ధ్రువీకరించని కాంట బాట్లు, ధ్రువీకరణ పత్రాలులేని తూకం యంత్రాలు వాడుతున్న నలుగురు వ్యాపారులపై కేసులు నమోదు చేసిన సంఘటనలు ఉన్నాయి.

నాగార్జున నియోజకవర్గం కృష్ణపట్టే గిరిజన రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది వ్యాపారులు గ్రామాలకు వెళ్లి రైతులతో మాట్లాడి వారు నిర్ణయించిన ధరకే పత్తిని కొనుగోలు చేసి మోసాల కు గురిచేస్తున్నారు. ఎకరాకు రూ. 30 వేల వరకు పెట్టుబడులు పెట్టామని ఆ పంట ఎకరాకు 5 నుంచి 10 క్వింటాలు కూడా చేతికి రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.7521 మద్దతు ధర ఇస్తున్నా సీసీఐ అధికారులు తేమపేరుతో ఆంక్షలు విధిస్తూ కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోతున్నారు. విధిలేని పరిస్థితిలో దళారులకే విక్రయిస్తున్నామని చెబుతున్నారు. తూనికలు, కొలతలశాఖ, పోలీస్, రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించి రైతుల నుంచి తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని రైతులతో పాటు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

సీసీఐ కేంద్రాలు ఏర్పాటు

దేవరకొండ డివిజనలోని చింతపల్లిలో నాలుగు, పీఏపల్లిలో మూడు, కొండమల్లేపల్లిలో ఒకటి, డిండిలో ఒకటి, గుర్రంపోడులో ఒకటి, హాలియా లో ఒకటి సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్‌కు రూ.7521 మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాని సీసీఐ కేంద్రాల్లో తేమ పేరుతో ఆంక్షలు విధిస్తుండటంతో పెద్దవూర,తిరుమల గిరిసాగర్ మండలాలలోని రైతులు విధిలేని పరిస్థితిలో దళారులకే పత్తిని విక్రయిస్తున్నారు.

పత్తికి గిట్టుబాటు ధర రావడం లేదు

లక్క సుధాకర్ రెడ్డి రైతు (బట్టుగూడెం)

తనకున్న రెండుఎకరాలతో పాటు 05 ఎకరాలు కౌలుకు తీసుకొని ఈ ఏడాది లక్షన్నర వరకు ప్రైవేట్ అప్పులు చేసి పత్తిపంట సాగు చేశాను. వర్షాలు సకాలంలో లేకపోవడం, అధిక వర్షాల కారణంగా పంట దిగుబడి తగ్గింది. దీనికితోడు తెగుళ్లు, కూలీల కొరత ఏర్పడింది. ఎకరాకు 10 క్వింటాళ్లు రావాల్సి ఉండగా దిగుబడి 4 క్వింటాళ్లకు పడిపోయింది. పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదు.

ఆంక్షలు విధించకుండా కొనుగోలు చేయాలి:

ఇరుమాది శ్రీనివాస్ రెడ్డి ,తుంగతుర్తి

సీసీఐ కేంద్రాల్లో ఆంక్షలు విధించకుండా పత్తిని కొనుగోలు చేయాలి. తేమపేరుతో ఆంక్షలు విధిస్తుండంతో రైతులు విధిలేని పరిస్థితిలో వ్యా పారుల కు విక్రయిస్తున్నారు. దళారీలు రైతులను మోసం చే స్తున్నారు. అధికారులు దాడులు చేసి దళారులపై చర్యలు తీసుకొని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి.

సీసీఐ కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలి: ఏఓ సందీప్ రెడ్డి (పెద్దవూర)

పత్తి రైతులు సీసీఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించాలి. ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.7521 మద్దతు ధర కల్పిస్తుంది. తేమలేకుండా ఆరబెట్టుకొని సీసీఐ కేంద్రాల్లో విక్రయించాలి. రైతుల ఖాతాలలోనే డబ్బులు జమ అవుతాయి. దళారులను నమ్మవద్దు.

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

- కాంగ్రెస్ ఎన్నికల ముందు వివో ఏ లకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి
- సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రమ
- కలెక్టర్ కార్యాలయం ఎదుట 48 గంటల ధర్నా



నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో వీవోఏలుగా పనిచేస్తున్న అందరిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని,వీవోఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 20వేల వేతన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వీవోఏల ఉద్యోగుల సంఘం (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 48 గంటల కలెక్టరేట్ ధర్నాలో భాగంగా మొదటి రోజు సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళ సాధికారత కోసం ప్రభుత్వ పథకాల అమలు కోసం శ్రమిస్తున్న ఐకేపీ వీవోఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మె చేస్తున్న సందర్భంగా మాకు మద్దతి ఇచ్చి మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి సీతక్క ముఖ్యమంత్రిగా పిఆర్ మినిస్టర్‌గా ఉన్నారని అందుకోసం వెంటనే వీఓఏ ల సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని కోరారు. బకాయి ఉన్న స్త్రీ నిధి ఇన్సెంటివ్, గ్రామ సంఘం నుంచి 3వేలు వెంటనే ఇవ్వాలని కోరారు. అర్హత కలిగిన వీవోఏ లను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, సెర్ప్ ద్వారా గుర్తింపు కార్డులు, యూనిఫామ్, 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వీవో ఏలు ఎంత కష్టపడి పనిచేసిన టార్గెట్ల పేరుతో సీసీలు ఏపీఎంలు వేధిస్తున్నారని, వీవోఏలకు సంబంధం లేని ఆన్లైన్ పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ కారణాల చేత తొలగించిన వీవోఏలందరినీ వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య, వివో ఏల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుముల దుర్గయ్య పొడిచేటి సులోచన, సిఐటియు జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా నాయకులు జిల్లా లలిత, ఎం మంగమ్మ, ఆర్ బాలకృష్ణ ,అహల్య, నాగమణి,పి పద్మావతి ,పాపయ్య, సువర్ణ, సైదులు, పాల్గొన్నారు.

కులగణన పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మాడుగులపల్లి



ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా అదనపు (రెవిన్యూ) కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ మండల కేంద్రంలో పర్యటించి కార్యక్రమాన్ని పరిశీలించారు. స్పెషల్ ఆఫీసర్ సులోచన తహసీల్దార్ పద్మ జిల్లా అధికారులు సర్వే తీరును, ప్రజల నుంచి వచ్చే సమాధానాలను పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ రేణుక ,తదితరలు ఉన్నారు.



పెట్టుబడి దారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్న సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దేశంలో కొనసాగుతున్న పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి దోపిడీ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకుందామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కనగల్ మండల కేంద్రంలో సాయిరాం ఫంక్షన్ హల్‌లో నీలుగోదారాశి లింగయ్య ,ఎండీ సుల్తానా అధ్యక్షతన ఆ పార్టీ మండల మహాసభ నిర్వహించారు. ఆ పార్టీ జెండాను సీనియర్ నాయకులు బ్రహ్మందారెడ్డి ఎగరేశారు. అనంతరం మహాసభలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ గ్రామాన సీపీఐ (ఎం) నాయకత్వంలో ప్రజలను సమీకరించి పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదాన్ని మతతత్వాన్ని ప్రజలలో పెంచి పోషిస్తూ దేశ సమాఖ్యత సమగ్రతను దెబ్బతీస్తున్నదన్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసి ప్రజల హక్కులను కాలరాయాలని చూస్తున్నదన్నారు. ప్రజలందరినీ అశాస్త్రీయమైన సనాతన పద్ధతుల వైపు నడిపిస్తున్నారని ఈవిదానాలకు వ్యతిరేకంగా ప్రజలలో శాస్త్రీయ మైన ఆలోచనలు పెంచాలని తెలియజేశారు. జమిలీ ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాల రాయాలని చూస్తున్నదని ఈ విధానాన్ని సీపీఐ(ఎం) పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతం వైపు బీజేపీ అడుగులు వేస్తుందని మోడీ పాలనలో మహిళలపై దాడులు, హత్యలు, లైంగిక దాడులు పెరుగుతున్నా యన్నారు. మహిళలకు భద్రత కరువైందన్నారు మరోవైపు నిరుద్యోగం పెరిగిపోయిందని ప్రజలకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజా వ్యతిరేక విధనాలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరాటాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలను, వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ అందరికీ చేయాలని, రైతు భరోసా వెంటనే రెండు పంటలకు సంబంధించినది అందించాలన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మహిళలు నేటికీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రానున్న కాలంలో మహిళా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శ కుమ్మరి శంకర్, పార్టీ నాయకులు కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు కానుగు లింగస్వామి, నెలుగొండరాశి లింగయ్య, ఎండి అక్రమ్, ఎండీ సుల్తానా, చీడేటి బ్రహ్మానందరెడ్డి బిక్షం, సాయమ్మ, రాయల యాదగిరి, రామలింగమ్మ పాల్గొన్నారు.

ధరలను అదుపు చేయడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-కేతపల్లి



నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరలను అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందినవి దీనివల్ల ప్రజలు నిత్యవసర వస్తువుల కొనుగోలు చేయటానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోజు రోజుకి వంట నూనెలు ,పప్పు ధాన్యాలు , ఇతర నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి పేద ,మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందన్నారు. పండుగలకు పేద ప్రజలు పస్తులుండే పరిస్థితి దాపురించిందని చెప్పారు. అధిక ధరలను అదుపు చేయలేని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వా ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడేటందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు బొజ చిన్న వెంకులు ,మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు ,సీనియర్ నాయకులు కోట లింగయ్య ,మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు ,మాజీ సర్పంచ్ ఏల్ల అశోక్ రెడ్డి, శ్రీనివాస్, చౌగోని నాగయ్య ,గోలి ఎల్లయ్య ,చెరుకు సత్తయ్య ,కర్ర బాలయ్య, ఒంగూరి వెంకన్న పాల్గొన్నారు.

మద్దతు ధర చెల్లించాల్సిందే...

- నిర్లక్ష్యం చేస్తే సీజ్ : సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్

నవతెలంగాణ- వేములపల్లి



ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోలేక రోడ్డు ఎక్కడంతో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మిల్లర్ల నిర్లక్ష్యంపై సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ మండిపడ్డారు. ఖచ్చితంగా కనీస మద్దతు ధర చెల్లించాలని హెచ్చరికలు జారీ చేశారు. మండలంలోని శెట్టిపాలెం సమీపంలో 16 మిల్లులు ఉండగా కొనుగోల్లు చేయకపోవడం వల్ల, కనీస మద్దతు ధర చెల్లించకపోవడం వల్ల ధాన్యం లోళ్ళతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్యే, అధికారుల ఆదేశాలు జారీ చేసినప్పటికీ నిర్లక్ష్యం చేయడంతో సోమవారం సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మిల్లులను సందర్శించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయటం లేదని, మద్దతు ధర ఎంత పెడుతున్నారని రైతులతో మాట్లాడారు. అనంతరం మిల్లులో యజమానులతో మాట్లాడారు. క్వాలిటీ పేరుతో రైతులకు కనీస చెల్లించడం లేదని రైతులు వాపోయారు. ఇదే విషయం మిల్లు యజమానులతో మాట్లాడి 2400 ధరకు తగ్గకుండా కొనుగోలు చేయాలని హెచ్చరికలు జారీ చేశారు. కనీస మద్దతు ధర చెల్లించకపోతే రైతులు ఫిర్యాదు చేయాలని తెలిపారు. కనీస మద్దతు ధర చెల్లించకపోతే మిల్లును సీజ్ చేస్తామన్నారు. దాన్యం కొనుగోళ్ల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. దిగుమతి చేసుకున్న దాన్యం వివరాలను, రైతుల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మిల్లుల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు..

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

మత్స్యకారుల, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలపై ఆర్థిక భారాలు పడకుండా ప్రభుత్వమే ఉచితంగా చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ప్రతి ఒక్క మత్స్యకారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలన్నారు. జిల్లా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఎం. చరితారెడ్డి మాట్లాడుతూ నకిరేకల్ పెద్ద చెరువులో 80-100 ఎం.ఎం సైజు కట్ల, రోహు, మిగాల రకాల చేప పిల్లలు 67,500 చేప పిల్లలకు గాను 54,000 పిల్లలను వదిలామన్నారు. మరో 13,500 చేపపిల్లలను మరో రెండు రోజుల్లో వదలాలని సదరు కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌ గొని రజిత శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ కనుకు వెంకట నారాయణ, జిల్లా డైరెక్టర్లు తనిడబోయిన అజయ్ కుమార్, కోట్ల సైదులు, చెన్నబోయిన వీరయ్య, సంఘం నకిరేకల్ అధ్యక్షులు బండమీది నర్సింహ, సాదుల నర్సయ్య పాల్గొన్నారు.

ఆస్పత్రిలో అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కోటగిరి మురళి జ్ఞాపకార్థం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో లయన్స్ క్లబ్, నవ్య క్లబ్ ఆధ్వర్యంలో శివకోటి ఆంజనేయులు రాజ్యలక్ష్మి సహకారంతో అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బి. ప్రకాష్ రావు, ఎస్.రమాదేవి, సూర్యచంద్రరావు, పాపిరెడ్డి, సూర్యకుమార్, కోటగిరి రమేష్, రామ్మోహన్ రావు, కందాల లక్ష్మీనారాయణ రెడ్డి, బ్రహ్మదేవర రమేష్, వెంకటేశ్వర్లు, తక్కెళ్ళపల్లి ప్రభాకర్ రావు, కోటగిరి శ్రీనివాస్, జి.నారాయణ, బి.యాదయ్య, రేపాల సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జున సాగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశేఖర్.ఏటిపీ గాయత్రి ఇతర అధ్యాపక ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింపజేయాలి

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని అన్ని గ్రామాల్లోనూ అర్హులైన పేద ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ఎలాంటి షరతుల్లేకుండా వర్తింపజేయాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ నరేందర్‌కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి మాట్లాడుతూ మండలంలోని కొన్ని గ్రామాలలో అధికార పార్టీ రాజకీయ నాయకులు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓట్ల కోసం పేద ప్రజలను తమ పార్టీలోకి వస్తే ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. అర్హులైన పేదలకు ఇండ్లు వర్తించని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యాసరానీ వంశీకృష్ణ, నాయకులు చేకూరి ప్రేమ్ సాగర్, బొందు శివ, జిల్లపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

మిల్లుల్లో అమ్మిన సన్నధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలి

- జిల్లా మంత్రులు సీఎంను ఒప్పించాలి
- రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైస్ మిల్లుల్లో అమ్మిన సన్న ధాన్యానికి కూడా ప్రభుత్వం రూ.500 బోనస్ అందజేయాలని రైతుబంధు మాజీ జిల్లా అధ్యక్షుడు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని యాదగిరిపల్లి అవంతిపురం పరిధి లోని రైస్ మిల్లుల వద్ద ధాన్యం కొనుగోళ్లను ఆయన సోమవారం పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల తెచ్చిన సన్నధాన్యాన్ని పరిశీలించి వారికి మిల్లుల వారిచ్చిన ధరలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమశాతం కారణంగా సన్నధాన్యం రైతులు రైస్ మిల్లులోనే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉన్నందున దీని గురించి జిల్లా మంత్రులు సీఎం రేవంత్ రెడ్డికి సమగ్రంగా వివరించాలన్నారు.గత వానాకాలం సీజన్లో క్వింటాలకు 2600 నుంచి 2700 వరకు సన్నధాన్యంకు ధర లభించిందని ఈసారి 2200 కే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది రైతుబంధు, రైతు భరోసా ప్రభుత్వం ఇవ్వలేదని బోనస్ కూడా వర్తింప చేయకపోతే రైతులు అన్యాయమైపోతారన్నారు. పెట్టుబడి వ్యయం మూడింతలు పెరిగిందని రైతులకు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ఇస్తే రైతులకు కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. ఐకెపి సెంటర్లో అమ్మిన ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించడం ప్రభుత్వం బోనస్ ఎగవేతకు చేసిన కుట్రని ఆరోపించారు. ఎంతో శ్రమపడి పండించిన రైతులకు గిట్టుబాటు ధర లభించేలా బోనస్ వర్తింపజేయాలని కోరారు. ఆయన వెంట రైతులు , తదితరులు ఉన్నారు.

2
నవతెలంగాణ
సూర్యాపేట
మంగళవారం | నవంబర్ 12, 2024 | www.navatelangana.com

చదువుతోపాటు క్రీడలపై శ్రద్ధ చూపాలి



- అడిషనల్ ఎస్పీ నాగేశ్వరావు

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల శ్రద్ధ చూపాలని అడిషనల్ ఎస్పీ నాగేశ్వరావు అన్నారు. సోమవారం స్థానిక కుడ కుడ రోడ్డులో ఎస్‌జిఎం క్రికెట్ అకాడమీ నిర్వహించిన నారాయణ ప్రీమియం లీగ్ నల్గొండ జోన్, ఎన్‌పిఎల్ జోన్ లెవెల్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు మానసిక ఎదుగుదలను పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల ద్వారా శరీర, మానసిక దృఢత్వం పెంపొందించుతుందన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల పట్ల శ్రద్ధ చూపాలని కోరారు. నారాయణ స్కూలు ఇలాంటి క్రీడలు నిర్వహించడం చాల అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం రమణారెడ్డి, ఏజిఎం రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ లు పుష్పలత, నరేష్, హరిత, సైదులు, దివ్య, కోహిత పాల్గొన్నారు.

కరాటేలో సూర్యాపేట విద్యార్థుల ప్రతిభ

- వరల్డ్ కప్ ఛాంపియస్ షిప్‌లో సత్తా చాటిన రోహిత్, కార్తీక్



నవతెలంగాణ-సూర్యాపేట

వరల్డ్ కప్ ఛాంపియన్‌షిప్ కరాటే పోటీల్లో జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థులు పిన్నెల్లి రోహిత్, కార్తీక్ రెడ్డిలు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కరాటే మాస్టర్ క్రాంతి తెలిపారు. సోమవారం స్థానిక పాఠశాలలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 10న గోవాలో నిర్వహించిన వరల్డ్ కప్ ఛాంపియన్ షిప్ కరాటే పోటీల్లో 28 దేశాలతో పోటీపడిన పదేండ్ల బాలుడు పిన్నెల్లి రోహిత్ ఉత్తమ ప్రతిభను కనబరిచి సిల్వర్ మెడల్ సాధించాడన్నారు. అలాగే కార్తిక్(13) గోల్డ్ మెడల్ సాధించి సూర్యాపేట జిల్లాకు పేరు తీసుకువచ్చినట్లు తెలిపారు. వరల్డ్ ఛాంపియన్షిప్ కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన స్వామినారాయణ్ ఇంటర్నేషనల్ గురుకుల పాఠశాల కు చెందిన విద్యార్థులు పిన్నెల్లి రోహిత్, కార్తీక్ రెడ్డి లను పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, పాఠశాల నిర్వాహకులు అభినందించారు.

కదలని వడ్ల రాశులు..



- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంతో రైతుల నిరీక్షణ
- లారీలు రాకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం
- రైతుల గుడెంల్లో వర్షాల గుబులు

నవతెలంగాణ-మోతె

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట ఐకెపి కేంద్రాలకు మ్యాక్స్ సంఘాలకు కోపరేటివ్ బ్యాంకులకు కేంద్రాలకు తరలిస్తే లారీలు రాక ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రాంతాలలో మూలుగుతున్నాయని రైతులు భయపడుతున్నారు. అకాల వర్షాలు వస్తే తడుస్తాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఐకెపి కేంద్రాలు 13, పీఏఊఎస్ బ్యాంకులు 6, మ్యాక్స్ సంఘాలు 6, మండలంలో మొత్తం 25 కేంద్రాల్లో ధాన్యపు రాశులు వెలిశాయి. ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి నెల రోజులు గడిచినా.. కాంటాలు పూర్తిస్థాయిలో నడవడంలేదని రైతులు మొత్తుకుంటున్నారు. అకాల వర్షాలు వచ్చి తడుస్తాయేమోనని బీతిల్లుతున్నారు. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తే కొనే నాధుడే కరువయ్యాడని రైతులు గగ్గోలు. పెడుతున్నారు గతంలో మాదిరిగా కాకుండా ప్రస్తుతం సన్న రకం వరి ధాన్యము ఒక గ్రామంలో దొడ్డు ధాన్యం మరొక గ్రామంలో కేంద్రాలు ఉండటం వలన ఒక ఊరు రైతులు మరో ఊరుకు వెళ్లి ధాన్యాన్ని రక్షించుకోవడానికి పలు విధాలుగా తంటాలు పడుతున్నారు. పెర్టిలైజర్ దుకాణపు దారులు తెచ్చిన అప్పులకు ఇంటి చుట్టూ తిరుగుతుంటే బాధ కలుగుతుందని ఆవేదన చెందుతున్నారు. వెంటనే ధాన్యపు రాశులకు మిల్లులు కేటాయించి తరలించాలని రైతుల కోరుతున్నారు. మరి కొంతమంది రైతులు ఈ కేంద్రంలోని రాసులు పోస్తే తహసీల్దార్ సంఘమిత్ర ఈ రాశులు బీఆర్ఎస్, కాంగ్రెస్ వారి రాసులు కావని జాయింట్ కలెక్టర్ ముందు చెప్పడం సబబు కాదన్నారు. ఇంతవరకు ట్యాబ్ ఎంట్రీ గ్రామం మ్యాపు మిల్లు టాకింగ్ ఇవ్వకపోవడం విచారకరం.

ధాన్యం తెచ్చి నెలరోజులవుతోంది: బానోత్ చంద్రు (రైతు)

నేను ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చి నెల రోజులు గడుస్తోంది. అయినా ఇప్పటివరకు కొనుగోలు చేసే నాధుడు లేడు. ప్రభుత్వం మారినా మేలు జరగలేదు. కేవలం సన్న రకానికే రూ.500 బోనస్ ఇస్తామనటం రైతులను దగా చేయడమే. పది ఎకరాలు కౌలుకు తీసుకున్న పత్తి మిర్చి వేసి ఇప్పటికే నష్టపోయా.

సమీప కొనుగోలు కేంద్రంలో పోసి 15 రోజులుగా తిరుగుతున్న: ఎర్రబోయిన మల్సూరు (రావిపహాడ్ గ్రామ రైతు)

పండించిన దొడ్డు ధాన్యం కేంద్రం మా గ్రామంలో లేక మోతె సమీపంలో ఉన్న కేంద్రానికి తెచ్చి 15 రోజులుగా మా గ్రామం నుండి ఇక్కడికి వచ్చి పోతున్న ధాన్యం కాంటా కావడంలేదు.

ప్రజా పోరాటాలు బాంబుల్లా పేలాలి



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-పాలకీడు

పాలకుల తప్పుడు విధానాలపై ప్రజా పోరాటాలు బాంబుల్లా పేలాలని, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గుడి గుంట్ల పాలెం గ్రామంలో నిర్వహించిన సీపీఐ(ఎం) మూడవ మండల మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత పదిన్నర సంవత్సరాలుగా ధరలమీద ధరలు పెంచి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కావస్తున్నా ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదని మండిపడ్డారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ మాటలు నీటి మీద రాతలుయ్యాయి అన్నారు. కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని తెలిపారు. ఆ పార్టీ మండల మహాసభ మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ, ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి తరికొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామంలో భారీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అమరవీరులు నారాయణరెడ్డి, దిద్దకుంట్ల నర్సిరెడ్డి, ఉండు చెవిరెడ్డి, రాపోలు వెంకటేశం స్మారక స్తూపాలకు పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం జరిగిన మహాసభలో మండల కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. రంగారెడ్డి సమక్షంలో స్థానికులు దిద్దకుంట్ల రామిరెడ్డి, గుండ్ర సాంబి రెడ్డి తో పాటు మరికొంతమంది సిపిఎం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు నగేష్, పల్లె వెంకట్ రెడ్డి, వట్టెకు సైదులు, పాండు నాయక్, మఠంపల్లి మండల కార్యదర్శి బాలునాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మట్టేష్, మండల కమిటీ సభ్యులు గుర్రం ధనమూర్తి, పురుషోత్తం రెడ్డి, మల్లారెడ్డి, వీరభద్రం, మాజీ ఎంపీటీసీ దొంగరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి సమస్యలపై విన్నపాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా దరఖాస్తులను పంపడం జరుగుతుందని వాటి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. కలెక్టరేట్లోనే వివిధ శాఖల సిబ్బంది బయోమెట్రిక్ ద్వారా వారి అటెండెన్స్ వివరాలు నివేదికను పంపాలని హాజరు శాతం సరిగా లేని వారి పనితీరును పరిరక్షించాలని కలెక్టర్ తెలిపారు. న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం పై కమిటీలను ఏర్పాటు చేసి మండలాలు వారిగా మున్సిపాలిటీల వారిగా కమిటీలను ఏర్పాటుచేసి లిట్రసి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో చదువు రాని వారిని గుర్తించడం జరిగిందని మొదటి దశగా 27,840 మందికి వాలంటీర్స్ ద్వారా చదువు నేర్పించడం జరుగుతుందని, దీని కొరకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వేగవంతంగా జరగాలని మన ఎనిమరేటర్స్ సూపర్వైజర్లు జాగ్రత్తగా నింపాలని జిల్లాలో ఇప్పటివరకు 54 వేల 626 గృహాలను సర్వే చేయడం జరిగిందని ప్రజలు పూర్తిగా సహకరించాలని ఏ అధికారి కూడా సెల్ ద్వారా వివరాలు సేకరించరని దీనిపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎలాంటి ఓటీపీని కూడా అడగరని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, డిడబ్ల్యూఎంఓ జగదీశ్ రెడ్డి, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఆర్డిఓ వి అప్పారావు, డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, డిఈఓ అశోక్, సిపిఓ ఎల్ కిషన్, డిజిడివో శంకర్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిసిఓ పద్మజ ,ఎస్సీ అభివృద్ధి అధికారి లత ,పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్, పరిశ్రమల శాఖ అధికారి సీతారాం నాయక్ ,పిడిఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, మిషన్ భగీరథ ఇంజనీర్ శ్రీనివాస్, బి డబ్ల్యు నరసింహారావు ఉన్నారు.

నవంబర్ 29 నుంచి సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభలు



- జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపు

నవతెలంగాణ-సూర్యాపేట

మహత్తరమైన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పురిటిగడ్డ అయిన సూర్యాపేటలో నవంబర్ 29, 30, డిసెంబర్ 1న జరిగే సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి స్థానిక మల్లు వెంకట నరసింహ రెడ్డి భవన్‌లో సూర్యాపేటలో జరిగే జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నవంబర్ 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో వేలాది మందితో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మిలు హాజరవుతున్నారని తెలిపారు. నవంబర్ 30, డిసెంబర్ 1 తేదీలలో 500 మంది ప్రతినిధులతో సుమంగళి ఫంక్షన్ హాల్‌లో మహాసభలు జరుగుతాయని చెప్పారు. ఈ మహాసభల విజయవంతానికై ప్రజలంతా హార్దికంగా, ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులుబెల్లంకొండ వెంకటేశ్వర్లు, వేల్పుల వెంకన్న,వీరబోయిన రవి, చిన్నపంగా నరసయ్య,మద్దెల జ్యోతి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, సీనియర్ నాయకులు చెరుకు సత్యం తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శిగా పల్లె వెంకటరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్



సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ పట్టణ కార్యదర్శిగా పల్లె వెంకట్ రెడ్డిని ఈనెల 10న జరిగిన పట్టణ 19వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానికంగా ఆయన విలేకరులతోమాట్లాడారు. నూతన కమిటీ 25 మందితో ఏర్పడిందని పట్టణ గైడర్‌గా పార్టీ నాయకులు నాగారపు పాండు ఉంటారన్నారు. పట్టణంలో పేదల సమస్యలే ప్రధాన ఎజెండాగా తీసుకొని, సమస్యల పరిష్కారానికి పోరాటాలు సాగిస్తామన్నారు. ఈ మహాసభలో అనేక ప్రజా సమస్యల పరిష్కారానికై తీర్మాణాలు చేశామన్నారు. పట్టణంలోని పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డుల సాధనకు ఆందోళన పోరాట కార్యక్రమాలు చేపట్టాలని, నియోజకవర్గ కేంద్రంలోని 100 పడకల హాస్పిటల్‌ను జిల్లా హాస్పిటల్‌గా గుర్తించాలన్నారు. ఈసమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను, తుమ్మకొమ్మ యోన, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, నర్సింగ్ లింగమ్మ, తురక వీరయ్య, ఇందిరాల త్రివేణి, ఎలక సోమయ్యగౌడ్, రేపాకుల వీరస్వామి, శీలం వెంకన్న, నకినబోయిన శంబయ్య, చింతకాయల పర్వతాలు, పాశం వీరబాబు, మీసాల వీరబాబు, ముషిని శంభయ్య దుగ్గి వేణు, బానోతు వెంకటేష్ నాయక్, వుప్పతల గోవిందు, ఇంటి తిరపయ్య, కిషోర్, బుడిగ లక్ష్మి పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడు సంవత్సరాలుగా పట్టణ మున్సిపాలిటీలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయక పోగా వారితో వెట్టి చాకిరి చేయించుకుంటు వారికి కనీస వేతనాలు అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాల నుండి మున్సిపాలిటీలో వారి పేరు నమోదు చేయకుండా ఏ విధంగా పనిచేసుకుంటున్నారని ఆరు నెలలుగా వేతనాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కనీసం మున్సిపల్ అధికారులు మున్సిపల్ పాలకవర్గం వారి గురించి పట్టించుకునే పరిస్థితులు లేరని వారన్నారు. తక్షణ మున్సిపల్ అధికారులు పాలకవర్గం వారి సమస్యలు పరిష్కరించాలని లేనట్లయితే రోజు వారు కార్యక్రమాలు చేసి మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామని వారన్నారు. అనంతరం మున్సిపల్ కార్మికులు 110 మంది సీఐటీయూలో చేరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ, పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, దాసరి శ్రీనివాస్ రావు, కార్మికులు బుచ్చారావు, వినోద్, సైదమ్మ, వెంకటేశ్వర్లు, శివ, వినోద్, ఎల్లమ్మ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశానికి హాజరైన మాజీమంత్రి



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రముఖ వ్యాపారవేత్త, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చల్లా లక్ష్మీకాంత్ నిర్మించిన నూతన గృహప్రవేశం వేడుకలో మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీసమేతంగా హాజరై అశీర్వదించారు. సోమవారం స్థానిక విద్యానగర్‌లోని వీటి రోడ్డులో జరిగిన గృహప్రవేశ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ కాంత్ దంపతులు ఎమ్మెల్యే దంపతులను సత్కరించారు. అనంతరం అతిధులు చల్లా దంపతులకు, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అతి తక్కువ వడ్డీలకే రాయితీ లోన్లు



నవతెలంగాణ-చిలుకూరు

అతి తక్కువ వడ్డీలకే రాయితీ రుణాలు అందిస్తామని చిలుకూరు సహకార సంఘం మేనేజర్ బి కృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సహకార సంఘంలో జరిగిన కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సంఘం నుండి దీర్ఘకాలిక స్వల్పకాలిక గేదెలకు గొర్రెలకు కోళ్ల ఫామ్‌లకు రైతు ట్రాక్టర్లకు తీసుకొనుటకు రైతులకు సకాలంలో పాస్ పుస్తకాలు పెట్టుకొని లోన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సంఘం యొక్క లోన్స్ డిపాజిట్ లావాదేవీలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు గన్న పద్మావతి సీఈవో చిలివేరు లక్ష్మీనారాయణ ఫీల్డ్ ఆఫీసర్ బాలకృష్ణ డైరెక్టర్లు కస్తూరి సైదులు కొండా సోమయ్య రైతులు గన్న అశోక్ సాతులూరి గురవయ్య నెల్లూరు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సూర్యాపేట

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రేవంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిలపై పిర్యాదు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పరిపాలన చేయడం చేతకాక ముఖ్యమంత్రి, మంత్రులు బిఆర్‌యస్‌పై విమర్శలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు గౌడ్, కౌన్సిలర్లు తాహెర్ పాషా, మడిపెల్లి విక్రమ్, నాయకులు ఆకుల లవకుశ, బత్తుల జానీ, గండూరి కృపాకర్, బత్తుల రమేష్, దేశగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



- ఆర్డీవో సూర్య నారాయణ

నవతెలంగాణ-మునగాల

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ తెలిపారు. సోమవారం మండలంలోని గణపవరం, బరకత్ గూడెం పిఎసిఎస్ కొనుగోలు సెంటర్లను ఆయన పరిశీలించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులందరూ తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని సూచించారు. రైతులు జాగ్రత్తగా తేమశాతం చూసుకొని సెంటర్ తీసుకురావాలన్నారు. తాలు, రాళ్ళు, పెళ్ళలు లేకుండా చూసుకోవాలని కోరారు. మండలంలో మొత్తం ఎనిమిది కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు,ఆర్ఐ నారపరాజు రామారావు,సెంటర్ నిర్వాహ కులు రాజు వున్నారు.

కాంగ్రెస్ పాలనలో పరిస్థితులు తారుమారు



- అభివృద్ధి ఆగి ప్రభుత్వ శాఖలన్ని పడకేసాయి
- కాంగ్రెస్ వైఫల్యాలపై మండిపడ్డ మాజీమంత్రి జగదీష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ సంవత్సర పాలనలో రాష్ట్రంలో పరిస్థితులు తారుమారయ్యాయని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోలుపై రైతుల ధర్నా, వికారాబాద్ ఘటన, కాంగ్రెస్ వైఫల్యాలపై సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. కేవలం వైఫల్యాలపై గొంతెత్తున్న వారిని అణచివేసేందుకు పోలీస్ శాఖ మాత్రమే పనిచేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ శాఖలన్ని వైఫల్యం చెందాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం లేక విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేవని దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సాగునీరు లేక, మద్దతుధర లేక రైతులు రోడ్డెక్కి ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నారని పేర్కొన్నారు. కొత్తగా ఇళ్ళు కట్టించేదిపోయి ఉన్నయి కూలగొడుతున్నారని విమర్శించారు. వికారాబాద్ ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా స్థానికులు అధికారులను ప్రతిఘటిస్తున్నారని తెలిపారు. ధాన్యం, పత్తి కొనే దిక్కులేదని నామ మాత్రంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారని పేర్కొన్నారు. చివరి గింజ వరకు మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వికారాబాద్‌లో ప్రభుత్వ దుర్మార్గాన్నీ ఎదిరించి ఆత్మరక్షణకై రైతులు దాడులకు దిగాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వ పరిపాలనకు వికారాబాద్ దాడి ఘటనే నిదర్శనం అన్నారు. ఇచ్చిన హామీల పై నిలదీస్తుంటే బాంబులు వేస్తామంటున్నారని ఎద్దేవా చేశారు. త్వరలోనే నల్లగొండ మంత్రి సహా సీఎం వరకు అందరి బండారం బయటపెడతామని పేర్కొన్నారు. మూసీ కంటే దుర్గంధమైన నోరుతో కేసీఆర్ ని దూషిస్తున్నారని అడ్డగోలుగా దూషిస్తే విసునూరు గడిలో శత్రువుల నోట్లో దుర్గంధం పోసినట్లు మీ నోళ్ళల్లో మూసీ నీళ్ళు పోయడం ఖాయం అన్నారు. ఏడాదిలోనే ప్రభుత్వం ఫెయిల్ అయినందుకు సిగ్గుపడాలని హితవు పలికారు. ఇక్కడ మీ నిర్వాకం చాలదని పక్క రాష్ట్రాల్లో ప్రచారం చేసి అక్కడ ఎసరు పెడుతున్నారని విమర్శించారు.రేవంత్ వ్యవహారంతో కాంగ్రెస్ కి ఇక చివరి రోజులే అని పేర్కొన్నారు.

దుమ్ము లేవకుండా చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-మునగాల

మునగాల జాతీయ రహదారి వెంటవున్న సర్వీస్ రోడ్డు, గణపవరం ఆర్ అండ్ బి రోడ్డుపై దుమ్ము లేవకుండా చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం సైదులు కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక తాహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో సూర్యనారాయణకు వినతిపత్రం అందించారు. మునగాల నుంచి గణపవరం గ్రామం వరకు నూతనంగా రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో టిప్పర్లతో నిత్యం మట్టి రవాణా చేస్తుండటంతో దుమ్ము లేస్తుందని గుర్తు చేశారు. స్పందించిన ఆర్డీవో కాంట్రాక్టర్‌తో మాట్లాడి నీళ్ళు కొట్టించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

రోడ్డుపై దుమ్ము లేవకుండా చర్యలు: తహసీల్దార్

గణపవరం రోడ్డుపై దుమ్ము లేవకుండా ట్రాక్టర్ల ద్వార నీటిని చల్లిస్తున్నట్లు తాహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత కొంత కాలంగా గణ పవరం రోడ్డు విస్తరణ పనులు జరుగు తున్నాయని చెప్పారు. దుమ్మును నివారించేందుకు వెంటనే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం ట్యాంకర్ల ద్వారా నీటి ని చల్లాలని ఆర్ అండ్ బి అధికా రులను ఆదేశించారు. వెంటనే ట్యాంకర్ల ద్వారా రోడ్డుపై నీరు చల్లించేపనులు ప్రారంభించినట్లు తాహసీల్దార్ చెప్పారు. ఈ సమావేశంలో ఆర్ఐ నారపరాజు రామారావు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



నవతెలంగాణ-తుంగతుర్తి

ఎంబీబీఎస్‌కు అర్హత సాధించిన మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొండగడుపుల మహేశ్వరిని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు సోమవారం తన నివాసంలో అభినందించారు. తన వంతు సహాయంగా వైద్య చదువుల ఖర్చులకోసం రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. విద్య ద్వారానే సమాజంలో ప్రతి ఒక్కరికి ఆత్మగౌరవం పెరుగుతుందని, చదువుకు పేదరికం అడ్డుకాదని అన్నారు. విద్యార్థులు యువకులు మహేశ్వరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, దాయం ఝాన్సీ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు నరసయ్య పాల్గొన్నారు.

క్రీడా కుసుమాలు గురుకుల విద్యార్థులు

- పదవ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



నవతెలంగాణ-కోదాడటౌన్

గురుకుల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ క్రీడా కుసుమాలుగా తయారవుతున్నారని, వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలలకు, గ్రామాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారవ 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.నాలుగు రోజులపాటు జరిగే స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థులు వివిధ ఆటల్లో ప్రతిభను చాటి పాఠశాలలకు మంచి పేరు తేవాలన్నారు. నడిగూడెం గురుకుల పాఠశాలకు కావలసిన సౌకర్యాలు అన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారు. నడిగూడెంలో రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహించాలని ఈ మేరకు తన వంతు కృషి చేస్తానన్నారు. పాఠశాల 14 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నందున రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహించవచ్చున్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, జనగాం జిల్లాల నుంచి 9 టీములు స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనేందుకు రావడంతో వారిని ఎమ్మెల్యే పరిచయం చేసుకున్నారు. 765 మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొనేందుకు రావడం సంతోషకరమని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ప్రిన్సిపాల్ సిహెచ్ వాణి, ఉపాధ్యాయులు సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి, డి సి ఓ విద్యాసాగర్, ప్రిన్సిపాల్ పద్మ, వెంకటేశ్వర్లు, అరుణకుమారి, విజయలక్ష్మి, ఎంఈఓ ఉపేందర్ రావు, మాజీ జడ్పిటిసి బాణాల కవిత, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బాణాల నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ రాజేష్, నాయకులు పుల్లారెడ్డి, నరసయ్య, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భువనగిరి ఆర్డీఓకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి ఆర్డీఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కృష్ణారెడ్డిని భువనగిరి మండలంలోని రేషన్ డీలర్లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు ఎలగల రాజయ్య హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు మన్నె యాదగిరి, మండల ఉపాధ్యక్షులు చింతల మల్లేశం, అమృతమ్మ, అశోక్, కృష్ణ, రమేష్, శ్రీనివాస్ మొదలగు రేషన్ డీలర్ పాల్గొన్నారు.



వడ్లకు కొనుగోలుకేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-మోత్కూర్

మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలుకేంద్రాన్ని సోమవారం అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకుఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.రైస్ మిల్లులను పరిశీలించారు. అనంతరం మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఐకేపీ సెంటర్‌ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రాంప్రసాద్, శ్యాంకుమార్, కీర్తి, సీఈఓ వరలక్ష్మి, గోపీనాథ్, శివ, శ్రీకాంత్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి

● సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ కోరారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు.కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ప్రజలను చైతన్యం చేయడం కోసం సీపీఐ(ఎం) గ్రామగ్రామాన ప్రజల్లోకి వెళ్లి విస్తృతప్రచారాన్ని నిర్వహించడం కోసం కార్యాచరణ రూపొందించే విధంగా జిల్లా విస్తృత సమావేశం జరుగుతుందని తెలిపారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రంలోని వైట్ ఫెర్టిలైజర్ దుకాణాన్ని మండల వ్యవసాయఅధికారి ఎజాజ్ అలీ ఖాన్ సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వివిధ రకాల ఎరువుల నిల్వలను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌తో పాటు అమ్మకం, కొనుగోళ్ల రికార్డులను తనిఖీ చేశారు.ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని, యూరియాకుగాని, అడుగు మందులకు గాని ఇంకొక్క దానితో ముడిపెట్టి విక్రయించొద్దన్నారు.ఆయన వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.



దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఎన్నారం గ్రామంలో రూ.40 లక్షలతో నూతనంగా పునర్నిర్మాణం చేయనున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం శంకుస్థాపన చేశారు. దేవాలయాలు ప్రశాంతతను, భక్తి భావాన్ని పెంపొందింప చేయడమే కాకుండా ఆధ్యాత్మిక చింతనను ప్రబోధిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి, పున్న జగన్మోహన్, మాజీ ఎంపీపీ కక్కిరేణి ఎల్లమ్మ విజయ్, జినుకలప్రభాకర్, లక్ష్మీకాంతారావు, గుత్తానర్సింహారెడ్డి, జెల్లా వెంకటేష్, కొండూరు శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మోత్కూర్

మున్సిపల్‌కేంద్రంలోని వైజే ఫంక్షన్‌హాల్‌లో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎస్‌సీ బ్యాచ్ 1994- 95 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న సరస్వతి విగ్రహానికి పూలమాలలేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరికొకరు పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో దూదిమెట్ల సోమేష్‌యాదవ్, బుంగపట్ల యాకయ్య,ముదిరాజ్,చేపూరి హైమావతి, నిలిగొండ కృష్ణ,గుండు ఆంజనేయులు, జంగారామలింగం కాటం శ్రీను, మరాటి నరసింహ,నిలిగొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయుసీ జిల్లా శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జయశ్రీ గార్డెన్స్‌లో నేడు నిర్వహించనున్న ఏఐటీయుసీ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు బచ్చనగోని గాలయ్య కోరారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఆహ్వాన సంఘం ప్రధానకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ప్రధానకార్యదర్శి ఎమ్‌డి.ఇమ్రాన్, ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, నాయకులు టంగుటూరి రాములు, పాపగల్ల శంకరయ్య, కొండూరు వెంకటేశ్, రెహమాన్ పాల్గొన్నారు.

పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు


నవతెలంగాణ-ఆలేరుటౌన్

కార్తీక మాసం పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుపుతున్నట్లు, ఆర్టీసీ యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంచారామ క్షేత్రాలైన అమరావతి(అమరలింగేశ్వర స్వామి), భీమవరం (సోమేశ్వర స్వామి), పాలకొల్లు(క్షీర లింగేశ్వర స్వామి), ద్రాక్షారామం(భీమేశ్వర స్వామి), సామర్లకోట (భీమలింగేశ్వర స్వామి) క్షేత్రాలకు నవంబర్ నెల 10,17,24 తేదీల్లో(ప్రతి ఆదివారం సాయంత్రం 6 గంటలకు) యాదగిరిగుట్ట బస్ స్టేషన్ నుంచి సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. ఒకే రోజు పంచారామ క్షేత్రాలను దర్శించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా నవంబర్ నెల 15 వ తేది కార్తీక పౌర్ణమి సందర్భంగా 14వ తేది సాయంత్రం 6 గంటలకు కూడా ప్రత్యేక బస్సులు నడుస్తాయన్నారు. మరియు కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 13న తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదర్శనకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు . పంచారామాలకు ఎక్స్‌ప్రెస్ బస్సు చార్జీలు పెద్దలకు రూ.2000, పిల్లలకు రూ.1300 అదేవిధంగా అరుణాచలం కు సూపర్ లగ్జరీ బస్సుకు పెద్దలకు 4000 రూపాయలు మరియు పిల్లలకు 2300 రూపాయలు ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు, బుకింగ్ కోసం సెల్: 9885103165, 7382835016 నెంబరును సంప్రదించాలని సూచించారు. ముందుగా టికెట్ బుక్ చేసుకున్న వారిని మాత్రమే ప్రయాణానికి అవకాశం ఉంటుందని,డిపో పరిధిలోని భక్తులు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పీఏసీఎస్ సీఈవోను సస్పెండ్ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-బొమ్మలరామారం

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం పీఏసీఎస్ సీఈవోను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సస్పెండ్ చేశారు. సోమవారం బొమ్మల రామారం మండల కేంద్రంలోని పీఏసీఏస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సమయంలో సీఈవో విధులకు అనధికారికంగా గైర్హాజరు అయ్యారు.సెంటర్‌లో టార్పాలిన్ కవర్స్ సెంటర్ లో అందుబాటులో ఉంచకపోవడం,జాలీ మిషన్ కూడా రైతులకు అందుబాటులో లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. లారీ ఏజెన్సీతో సమన్వయం చేయలేదని, పీఏసీఎస్ పరిధిలో ఒక్క ట్యాబ్ ఎంట్రీ కూడా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సీఈవో జలంధర్‌ను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తీసుకంటామని హెచ్చరించారు.



పైపు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-మోత్కూర్

అమృత్ 2.0 పథకంలో భాగంగా సోమవారం 30 ఎంఎండిఎల్ పైపు నిర్మాణపనులను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి ప్రారంభించారు. స్థానిక హైస్కూల్ నుండి ఇందిరానగర్ కాలనీ వరకు పైపు నిర్మాణం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.శ్రీకాంత్, చైర్మెన్ బొల్లేపల్లి వెంకటయ్య, లెంకల వేణు, ఏఐ సురేష్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి పాల్గొన్నారు.

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని పద్మశాలీల నిరాహార దీక్ష

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలకేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపన కొమ్మాయిగూడెం, రామన్నపేట, సిరిపురం గ్రామాల మధ్యలో ఏర్పాటు చేయతల పెట్టిన ఆదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తూ మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన పద్మశాలి, చేనేత వృత్తిదారుల ఆధ్వర్యంలో సోమవారం చేనేత సహకార సంఘం ఆవరణలో నిరాహార దీక్ష నిర్వహించారు. దీక్షలో కూర్చున్న వారు సిరిపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పున్న వెంకటేశం, ప్రధాన కార్యదర్శి రాపోలురమేష్, గౌరవసలహాదారులు మిర్యాలభాస్కర్, డైరెక్టర్లు రాపోలు సత్యనారయణ, కొంగరి సత్యనారాయణ, అప్పం సత్యనారాయణ, అయిటిపాముల రంగయ్య, గంజి రామకృష్ణ ఉన్నారు.వారికి అఖిలపక్ష నాయకులు, పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు రాపోలు నర్సింహ, అప్పం రామేశ్వరం, పున్న వెంకటేశం, అప్పం లక్ష్మీ నర్స్, బడుగు రమేష్, పున్నజగన్మోహన్, మేక అశోక్‌రెడ్డి, జల్లెళ్ళ పెంటయ్య, మహమ్మద్ రెహన్, జెల్ల వెంకటేశం, సంగిశెట్టి సుదర్శన్, మిర్జా ఫజల్, వెల్లంకి పద్మశాలి సంఘం అధ్యక్షులు కొంగరి జానయ్య, రామన్నపేట పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి, కైరంకొండ నాగభూషణం, దాసిరెడ్డి వెంకటరమణారెడ్డి, కునూరు ముత్తయ్య, బండ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీ రామోజు నర్సింహాచారి,బల్గూరి అంజయ్య, దాసిరెడ్డి శ్రవణ్, అంబటి సురేందర్‌రెడ్డి, జెల్ల లక్ష్మీనారాయణ, రాపోలు స్వామి, రాపోలునరేష్, ఏళ్ల మధుసూదన్ రెడ్డి, పున్న శ్రీనివాస్, అప్పంశ్రీనివాస్,ఏళ్ల కుమారస్వామి, కూనూరురాజయ్య, చిదంబరం, దోర్నాల శ్రీరాములు, అప్పం గోయల్, అరుణ్ నూలుదండాలు వేసి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పడితే చేనేత వృత్తి నిర్వీర్యం కావడంతో పాటు గాలి కాలుష్యమై సిమెంటు దుమ్ము బట్టలపై పడడం వల్ల బట్టల నాణ్యత పోతుందని ,నేతనేయడం కూడా రాదన్నారు.గీత, గొర్ల మేకల, వ్యవసాయం లాంటి వృత్తులు కూడా పూర్తిగా దెబ్బతింటాయని ఆరోపించారు.కొమ్మాయిగూడానికి 1.5 కిలోమీటర్, సిరిపురానికి రెండు కిలోమీటర్లు, రామన్నపేటకు ఒక కిలోమీటర్ దూరంలోనే ఈ సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయ తలపెడుతున్నారని, దీనిని మేము ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామన్నారు.అడవిలో పెట్టాల్సిన ఫ్యాక్టరీని జనావాసాల మధ్య పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఎట్టి పరిస్థితులలో సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వొద్దన్నారు.పాలకులు అనుమతులిస్తే రద్దయ్యేంత వరకు నిరంతర పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటామని, అవసరమైతే కోర్టుకు వెళ్లి మా బతుకులను కాపాడుకుంటామని హెచ్చరించారు. మా బతుకులను నాశనం చేసే హక్కు ఈ పరిశ్రమ యాజమాన్యానికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు.ఈ ఫ్యాక్టరీ వల్ల 12 గ్రామాలకు నష్టం జరుగుతుందన్నారు. గో బ్యాక్ అదాని, సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మంటలో దగ్ధమైన దుకాణం

● రూ.లక్షలలో ఆస్తి నష్టం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

విద్యుత్ రవ్వలు పడి, మంట అంటుకోవడంతో, మంటలో ఓ దుకాణం పూర్తిగా దగ్ధమైన సంఘటన పోచంపల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలో సోమవారం జరిగింది. వివరాల్లోకెళ్తే.. మున్సిపల్ కేంద్రమైన భూదాన్‌పోచంపల్లిలో గల సాయిరాం సినిమా టాకీస్ పక్కనగల శ్రీ సాయి మెటల్ మర్చంట్ దుకాణంలో సోమవారం ఉదయం 11 గంటల సమయంలో విద్యుత్ తీగల నుండి విద్యుత్ రవ్వలు కింద ఉన్న వస్తువులపై పడి, అంటుకోవడంతో, పక్కనే ఉన్న పరుపులకు అంటుకొని దట్టమైన పొగ అలుము కోని మంట ఎగిసిపడడంతో, ఈ మంటతో దుకాణం అంతా అలుముకోవడంతో మంచాలు, బల్లలు, కుర్చీలతో పాటు ఇతర అనేక వస్తువులు అగ్నికీలల్లో దగ్ధమయ్యాయి..కొద్దిసేపట్లోనే ఆ ప్రదేశం పొగలతో నిండిపోయింది.దీంతో ఇరుగు,పొరుగు దుకాణాల వారు, దారిన వచ్చి పోయే పలువురు యువకులు తమ వాహనాలను ఆపి, పక్కనే ఉన్న ఫిల్టర్ నుండి బకెట్లలో నీళ్ల తీసుకొచ్చి మంటపై గుప్పారు. అయినప్పటికీని మంటచల్లారకపోవడం తో చౌటుప్పల్ లో గల అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ ద్వారా తెలియపరిచారు.చౌటుప్పల్ నుండి ఫైరింజన్ సమయానికి రాకపోవడంతో దుకాణం పూర్తిగా మంటలో దగ్ధమైంది.అగ్నిమాపక సిబ్బంది సందర్శించి, కొంతవరకు చెల్లార్పి,దగ్ధమైన దుకాణాన్ని పరిశీలించి తాసిల్దార్ మహేందర్ రెడ్డి ఆర్ఐ వెంకటరెడ్డి, పంచనామ చేశారు. బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.సుమారు 40 లక్షల.ఆస్తి నష్టం జరిగిందని ఆ దుకాణ యజమాని ధ్యానమైన జంగయ్య తెలియజేశారు.ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి సిబ్బందితో హుటాహుటల సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు.దుకాణాన్ని సందర్శించి, యజమానితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రం (ఫైర్ ఇంజన్ సదుపాయం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరడం జరిగింది. చౌటుప్పల్ నుంచి వచ్చేసరికి సమయం పడుతున్నందున, ఈ సమయంలో ప్రమాదవశాత్తు దగ్ధమయ్యేవి పూర్తిగా దగ్ధం కావడం జరుగుతున్నాయని, దీన్ని గ్రహించి ప్రభుత్వం మండల, మున్సిపల్ కేంద్రమైన భూదాన్ పోచంపల్లి లో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయించాలని పలువురు కోరడం జరిగింది. దీన్ని గ్రహించి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం ద్వారా ఇక్కడ అగ్నిమాపక కేంద్రం (ఫైర్ ఇంజన్)ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.



అట్టహాసంగా ప్రారంభమైన గురుకుల పదవ జోనల్ స్థాయి క్రీడలు

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో పదవ జోనల్ స్థాయి బాలుర విభాగం క్రీడలు రాజాపేట తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాల లో సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా బి.సక్రునాయక్, జోనల్ ఆఫీసర్ ఎస్. విద్యారాణి, ఎంఈఓ.సిహెచ్ రమేష్,స్థానిక ఎస్సై ఉపేందర్ హాజరై ప్రారంభించారు .ముఖ్యఅతిథిగా విచ్చేసిన సక్రు నాయక్ జ్యోతి ప్రజ్వలనము చేసి మహనీయుల చిత్రపటములకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. వందేమాతరం జాతీయగీతంను ఆలపించి జాతీయ ఒలింపిక్స్, సొసైటీ జెండాలను ఎగురవేశారు. ఇందులో భాగంగా వివిధ కళాశాలల నుండి వచ్చిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్‌ను అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఈ సంద్భంగా ముఖ్య అతిథి సక్రునాయక్ మాట్లాడుతూ ఈ క్రీడల పోటీలను స్ఫూర్తిగా తీసుకొని,రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు మీరు ఎదగాలని క్రీడాకారులను ఉత్తేజపరిచారు.గౌరవ అతిథిగా వచ్చిన జోనల్ ఆఫీసర్ విద్యారాణి మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా,మానసిక అభివృద్ధికి క్రీడలు చాలా కీలకమని,అదేవిదంగా జీవితంలో గెలుపు ఓటములు సహజమని,ఓటమే రేపటి విజయానికి తొలమెట్టు అని తెలిపుతూ విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించుటకు ఈ పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.నిరంతర సాధనతోనే విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధిస్తారని చెప్పి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. స్థానిక పాఠశాల ప్రధానాచార్యులు పి.సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ప్రగతిని ప్రస్తావిస్తూ విద్యార్థులు ఇంకా అన్ని రంగాలలో ప్రగతిని సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ సంస్థ జేపీసీ సక్రునాయక్,జోనల్ ఆఫీసర్ విద్యారాణి,డి సి ఓ జగదీశ్వర్ రెడ్డి,స్థానిక ప్రిన్సిపాల్ సుధాకర్,క్రీడల సమన్వయకర్త జి.శ్రీనివాస్,పీడీ వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్సిపాల్ రాజు పాల్గొన్నారు.



ఎన్సీసీ విద్యార్థులకు కంప్యూటర్ బహూకరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎన్‌సీసీ విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించడం కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్, ఎన్‌సీసీ టీచర్ దూడల వెంకటేష్, రిటైర్డ్ టీచర్ సోమారాజు సూచన మేరకు మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్, సంబంధిత పూర్తిసెట్టును సంస్థ ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కోంద్రాజు వెంకటేశ్వరరాజు,సంస్థ ఉపాధ్యక్షులు కుళ్ళ నర్సింహులు, ప్రధాన కార్యదర్శి తుంగకుమార్, కోశాధికారి చిక్క శ్రావణ్‌కుమార్, సంస్థ సభ్యులు గాజుల వెంకటేశ్ ,మాటురి కృష్ణమూర్తి, పేరపు శ్రీశైలం, కందడి ప్రకాష్‌రెడ్డి, మలోత్ శ్రీనినాయక్, బండి శ్రీనివాస్, ఉట్కురి సురేష్, ఏర్రగొల్ల పాండు, గల్మ రాజిరెడ్డి, క్రాంతి నాయక్, కంతి మధు, దూసరిమురళి, బీమగాని రమేష్, అంగడి ఆంజనేయులు, గొట్టం విజేందర్‌రెడ్డి, సంద ఉప్పలయ్య, జూకంటి రమేష్ పాల్గొన్నారు.





డంపింగ్ యార్డ్‌ను ఇతర ప్రాంతానికి మార్చాలి

నవతెలంగాణ-బీబీనగర్

గ్రామ పంచాయితీ పరిధిలోని లెప్రసీ కాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను ఇతర ప్రాంతాన్ని తరలించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్‌ను సందర్శించి సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ లెప్రసీ కాలనీతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల దగ్గర ఉండడంతో గ్రామంలోని చెత్త చెదారంతో పాటు ఎయిమ్స్ హాస్పిటల్ యొక్క చెత్తాను తీసుకొచ్చి ఇక్కడ పడి వేయడంతో కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలు దుర్గంధంతో ఇబ్బంది పడుతున్నారన్నారు.ఇక్కడే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా నిర్మాణంమై ఉన్నందున,డంపింగ్ యార్డ్ జనవాసాల కు దూరంగా ఇతర ప్రాంతానికి మార్చాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మండలకార్యదర్శివర్గ సభ్యులు కందాడి దేవేందర్‌రెడ్డి,పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్,నాయకులు మంద కిరణ్, ఓవల్దాస్ శ్రావణ్,మామిడి లక్ష్మణ్, పందుల నితిన్, ఎల్లమ్మ, సీతమ్మ ,కిషన్, బాలు తదితరులు పాల్గొన్నారు.

కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

నవతెలంగాణ-భువనగిరి

ఆర్బీఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటోను, కరెన్సీ నోట్లపై ముద్రించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 4 న చలో ఢిల్లీ గోడ ప్రతులను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్‌వీ హోటల్‌లో నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జెర్రిపోతుల పరుశరామ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఫొటో సాధన సమితి యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మెన్ కొడారి వెంకటేష్, జిల్లా సలహాదారులు బట్టు రాంచంద్రయ్య, జిల్లా నాయకులు జాగిల్లపురంబలయ్య, బత్తినిసుమన్, ఇంజ పద్మ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సిబ్బందితో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సమీక్ష

నవతెలంగాణ-గుండాల

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సిబ్బందితో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కే.రామకృష్ణ సమీక్ష నిర్వహించారు.సోమవారం ఆయన పీహెచ్‌సీని సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో పూర్తి వ్యాక్సినేషన్ కవరేజ్ ని నిర్ధారించాలని,ప్రత్యేకంగా పల్లెల్లో, అనుభవం లేని ప్రాంతాల్లో చేరుకునే దిశగా పనిచేయాలని ఆదేశించారు.శిశువుల,పిల్లల వ్యాక్సినేషన్ ప్రాముఖ్యతను జనాల మధ్య అవగాహన,ప్రచార కార్య క్రమాలు చేపట్టాలని సూచిం చారు. ఇమ్యునైజేషన్ నివేదికలు సమయానికి కచ్చితంగా నివేదించడం అత్యంత అవసర మన్నారు.ఇమ్యునైజేషన్ లక్ష్యాలను సాధించేందుకు, వ్యాక్సిన్‌తో నివారించదగిన రోగాల సంరక్షణకు సంబంధించిన వ్యూహాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ హైమావతి,ఎంపీహెచ్ఏ రవి, పీహెచ్ఎన్ వనజకుమారి,హెల్త్ సూపర్వైజర్ కరుణ,స్టాఫ్‌నర్స్ సుజాత, ఎంఎల్‌హెచ్‌పీ,ఏఎన్ఎంలు,సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీ సాయి విద్యాధమంలో క్రీడోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామరం మండలంలోని పెద్దపర్వతాపూర్ గ్రామంలోని శ్రీ సాయివిద్యాదామం పాఠశాలలో 31 వార్షికోత్సవం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆశ్రమ స్థాపక సభ్యులుగా సేవలందించిన పూజ్య మాతాజి 83 వ జన్మదినోత్సవం పురస్కరించుకొని క్రీడోత్సవాలు సోమవారం ప్రారంభించారు.ఎస్సై శ్రీశైలం మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఉచితంగా విద్య నందిస్తూ క్రమశిక్షణ, సభ్యత,సంస్కారం నేర్పిస్తున్న ఆశ్రమ యాజ మాన్యాన్ని, స్వామీజీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వామి శ్రీ రామానంద ప్రభుజీ,ఆశ్రమ ఇన్‌చార్జి మేనేజింగ్ ట్రస్టీ అయిన డాక్టర్ జి.చంద్రారెడ్డి,పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతి పాల్గొన్నారు.



108 అంబులెన్స్‌లో ఉద్యోగాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి జిల్లాలో 108 అత్యవసర సేవల కోసం అంబులెన్స్‌లో పనిచేయడానికి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ , పైలెట్లు (డ్రైవర్లు) కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని 108 జిల్లా అధికారులు ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్, 108 జిల్లా ఇన్‌చార్జి మహేష్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూకు అటెండయ్యే ప్రతి ఒక్కరు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జత జిరాక్స్‌ను తీసుకురావాలన్నారు.ఎమర్జెన్సీ మెడికల్ కోసం (ఈఎంటి) అర్హతలు జీఎన్ఎం, ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ, బీఎస్సీ (బీజెడ్‌సీ), బీఎస్సీ నర్సింగ్, బీఫార్మసీ చేసి, 30 ఏండ్లలో లోపు ఉండాలన్నారు. పైలట్ ఉద్యోగాల కోసం అర్హతలు పదోవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు.ఎల్ఎంవీ లైసెన్స్ బ్యాడ్జి కలిగి ఉండాలన్నారు.అనుభవం కనీసం మూడేండ్లు ఉండాలన్నారు.నవంబర్ 13 రోజున ఉదయం 10 గంటల నుంచి మూడు గంటలకులోపు ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. ఇంటర్వ్యూలు 108 కార్యాలయం భువనగిరి జిల్లాఆస్పత్రిలో నిర్వహించబడునని, పూర్తి వివరాల కోసం 9154865020 కు సంప్రదించాలని కోరారు.

దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు అబుల్ కలామ్‌ఆజాద్

● కలెక్టర్ హనుమంతురావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

దేశ విద్యావ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కలెక్టర్ హనుమంతు రావు అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ 11 ఏండ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు.రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అబుల్ కలాం ఆజాద్ అని కీర్తించారు. ఆయన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం నవంబర్ 11వ తేదీన ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ ఇన్‌చార్జి అధికారి యాదయ్య , జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జైపాల్‌రెడ్డి, కలెక్టరేట్ ఏఓ జగన్మోహన్‌ప్రసాద్ పాల్గొన్నారు.



సన్న వడ్ల కొనుగోలుకేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని సర్వేలు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నరకం వరి ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ ఎం.కృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.నాణ్యమైన సన్నరకం వరిధాన్యాన్ని కొనుగోలుకేంద్రానికి తెచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం జి.యాదయ్య, మండల వ్యవసాయాధికారిణి పావని,సీసీలు కృష్ణ, లక్ష్మీదేవి సక్కుబాయి పలువురు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ అక్షరాస్యతా దినోత్సవం

నవతెలంగాణ-బీబీనగర్

భారత దేశ ప్రథమ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని సోమవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక్ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి నిరూప, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.కే శ్రీలత, డాక్టర్.అరుణ, డాక్టర్ రమాదేవి, డాక్టర్ .బి .శ్రీలత, ప్రతిభ, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డీసీఎం బోల్తా - డ్రైవర్ మృతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

డీసీఎం డివైడర్‌కు ఢీకొనగా ఈదుల వాగులో పడి, డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ,మండల కేంద్రంలో సోమవారం హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై, ఆలేరు పట్టణం బైపాస్ రోడ్డు వద్ద చోటుచేసుకుంది. ఎస్సై రజనీకర్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం డ్రైవర్ జాగ్రత్తగా నడుపుతూ, అతి వేగంగా వేలుతున్న క్రమంలో మూలమాలపు ఉండటం కారణంగా డివైడర్ దిమ్మె డీసీఎం ఎక్కడంతో హైదరాబాద్‌కు చెందిన డ్రైవర్ వెంకట సీతారాం (40) పక్కనే ఉన్న ఈదుల వాగులో పడి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆంజనేయులు భౌతికకాయానికి నివాళులు

ఆలేరుటౌన్: ఆలేరు మండలంలో శరజిపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ఆడేపు ఆంజనేయులు ఇటీవల వరి కోత మిషన్ కింద పడి, హైదరాబాదులోనే ఒక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించగా, మాజీ ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సోమవారం భౌతికాయాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపలచైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ,గాదపాక నాగరాజు, పత్తి వెంకటేష్ ,బింగి రవి, రచ్చ రామనర్సయ్య సముద్రాల కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | నవంబర్ 12, 2024 | www.navatelangana.com

ప్రమాదకరంగా ఏర్పడిన రోడ్డుకు మరమ్మతులు

నవతెలంగాణ-గుండాల



మండలంలోని పెద్దపడిశాల గ్రామ ఎస్సీ కాలనీలో ప్రమాదకరంగా ఏర్పడిన రోడ్డుకి మరమ్మతులు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆయన గ్రామస్తులతో కలిసి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీకాలనీలో సీసీ రోడ్డు పగిలి ప్రమాదకరంగా నడి రోడ్డుపై గుంతఏర్పడటంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో శాఖాపురం లింగయ్య, నత్తి కృష్ణ, బందెల ప్రమోద్, నత్తిచంద్రయ్య, పరుశరాములు, నర్సయ్య, రాములు, యాదగిరి,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ-వలిగొండ



డీవైఎఫ్ఐ జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా పల్లె మధు కృష్ణ, గడ్డం వెంకటేష్ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ద్వితీయ జిల్లా మహాసభలో వారు మూడేండ్ల కాలంలో డీవైఎఫ్ఐ విస్తరణ ప్రజా, యువత సమస్యలపై చేసిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేసి యువత ఎదుర్కొంటున్న అనేక అంశాలపై చర్చించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మహాసభలలో భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకున్నారు. వీరితో పాటు జిల్లా ఉపాధ్యక్షులుగా ఎండి సలీం, భువనగిరి గణేష్, ఉప్పలపల్లి బాలకృష్ణ, ఎండి ఖయ్యూం, జిల్లా సహాయ కార్యదర్శులుగా కవిడే సురేష్, దయ్యాల మల్లేష్, గుడ్డేటి సుర్జిత్, మెట్టు శ్రవణ్, 21 మంది జిల్లా కమిటీ సభ్యులతో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నామన్నారు.



- గంటల కొద్దీ నిరీక్షణ.. అయినా దక్కని మద్దతు ధర
- మిల్లర్లు మద్దతు ధర ఇవ్వాల్సిందే.. లేదంటే మిల్ సీజ్ చేస్తాం : కలెక్టర్ ఇలా త్రిపాఠి
- నిస్సహాయ స్థితిలో.. రైతులు
- వెలవెలబోతున్న సన్నధాన్యం కొనుగోలు కేంద్రాలు



మిల్లర్లది ..ఇష్టారాజ్యం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి దాపురించింది. ప్రత్యేకంగా సన్నధాన్యం అమ్ముకోవడానికి రైతులు నానా తంటాలు పడుతున్నారు . ఉమ్మడి నల్లగొండ జిల్లా లో నల్లగొండ, సూర్యాపేటలో వరి ధాన్యం కోతలు ముగించుకుని భారీగా పచ్చి ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు మిల్లర్లను ఆశ్రయించడంతో మిల్లర్లు 17 శాతం తేమ కొర్రి పే డుతూ రైతుల నుంచి దోపిడి సాగిస్తున్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ, వేములపల్లి ప్రాంతాల్లో గత రెండు రోజులుగా రైతులు ధాన్యానికి మద్దతు ధర ఇస్తలేరని రాస్తారోకో చేసిన సంఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ మిల్లర్లు తాము అనుకున్నది చేస్తామంటూ రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకుండానే కొనుగోలు చేస్తున్నారు. తెచ్చిన వరి ధాన్యాన్ని నిరీక్షించడం లేక, మిల్లర్లతో బేరసరాలు సాగి స్తూ మిల్లర్ల నిర్ణయానికి రైతులు తగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. మద్దతు ధర 23 20 ఇవ్వాల్సి ఉండగా. కేవలం రెండు వేలు, 2100 లకు కొనుగోలు చేస్తున్నారు. దీంతో అధికార యంత్రాంగం రంగంలోకి దిగడంతో 2300 లకు కొనుగోలు చేయడం మొదలుపెట్టారు అయినప్పటికీ. కొనుగోలు జాప్యం చేస్తూ రైతులకు నిరీక్షణ చేయించి తప్పనిసరి పరిస్థితుల్లో అమ్ముకునే విధంగా మిల్లర్లు ఉపాయం పన్నుతున్నారు. వానాకాలం నుంచి సన్నాలకు రూ.500 బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించిననేపథ్యంలో.. ఆ దిశగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అధికారులు కసరత్తు చేశారు. కానీ, నేటికి సన్నధాన్యం కిలో కూడా కొనుగోలు చేయలేదు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 871 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేసింది.అయినప్పటికీ నల్లగొండ(375 కొనుగోలు కేంద్రాలు) మినహా సూర్యాపేట(206), యాదాద్రిభువనగిరి(290) జిల్లాల్లో ఇంకా.పూర్తిస్థాయిలో కొనుగోలు ప్రారంభం కాలేదు. సన్నాలు కొనుగోలు చేసేందుకు. నల్లగొండలో 40 కేంద్రాలు, సూర్యాపేటలో 60 కేంద్రాలు, ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3 లక్షలా 3 ఎలా927ఎకరాల్లో సన్నాలు సాగు చేసినట్టు అధికారులు వెల్లడించారు. అందులోనల్లగొండలో 2లక్షలా 68 వేలా 778 ఎకరాల్లో సాగు చేశారు. సూర్యాపేట జిల్లాలో 93 వేలా 188 ఎకరాలు, భువనగిరి యాదాద్రి జిల్లాలో 31,961 ఎకరాల్లో సాగు చేశారని అధికారుల లెక్కలు చెబుతున్నాయి.

గంటల కొద్ది. నిరీక్షణ.. అయినా దక్కని మద్దతు ధర

రైతుల పండించిన సన్నధాన్యం ను నేరుగా వరి కోత నుంచి మిల్లుకు తీసుకెళ్లి అమ్ముకోవడానికి సిద్ధమయ్యారు. ఐకేపీ, పీఏసీఎస్ మెప్మా కేంద్రాల్లో అమ్మాలంటే 17 తేమ శాతం లోపు ఉండాలి. అలా ఉంటే ప్రభుత్వం నిర్ణయించిన 23 20 రూపాయలతో పాటు 500 రూపాయలు బోనస్ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఆ తేమశాతం 28 నుంచి 30 వరకు ఉన్నప్పటికీ మిల్లర్లు మొదటగా 2400 నుంచి 2500 వరకు కొనుగోలు చేశారు. భారీగా ధాన్యం రావడంతో మిల్లర్లు సాంకేతిక లోపం చూపిస్తూ గంటల కొద్ది నిరీక్షణ చేయించడం తాము అనుకున్న ధరకు అమ్ముకునేలా చేయడం చేస్తున్నారు. ఒక్కొక్క రైతు 14 నుంచి 20 గంటలు నిరీక్షణ చేసిన కొనుగోలు చేయడం లేదు. అయినప్పటికీ మద్దతు ధర అందడం లేదు.

మిల్లర్లు కొనుగోలులో మద్దతు ధర ఇవ్వాల్సిందే.. లేదంటే మిల్ సీజ్ చేస్తాం : కలెక్టర్ ఇలా త్రిపాఠి

2024 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పై నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైస్ మిల్లర్లు, రైతులకు సూచనల జారీ చేశారు. జిల్లాలోని ఏ రైస్ మిల్లరు మద్దతు ధర కన్నా తక్కువగా ధాన్యాన్ని కొనుగోలు చేయకూడదని ఆదేశాలు జారీ చేశారు.. ఎవరైనా రైస్ మిల్లర్ మద్దతు ధర కన్నా తక్కువగా ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను మోసం చేసినట్లయితే రైస్ మిల్లును సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మిల్లర్లు నిబంధనలను అతిక్రమిస్తే అన్ని రకాల లైసెన్స్ లను రద్దు చేయడం జరుగుతుందన్నారు. (ఉదాహరణకు మార్కెటింగ్ లైసెన్స్, ఫుడ్ సేఫ్టీ లైసెన్స్, పొల్యూషన్ లైసెన్స్ ,విద్యుత్ లైసెన్స్ వంటివి) రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధరను,బోనస్‌ను పొందాలని విజ్ఞప్తి చేశారు

నిస్సహాయ స్థితిలో.. రైతులు ..

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 2320 తో పాటు 500 రూపాయలు బోనస్ పొందేందుకు ధాన్యాన్ని కోతలు చేసిన తర్వాత ఆరబెట్టడం, నిరీక్షణ చేయడం సాధ్యం కాదని ఆలోచనతో వరి కోతలు పూర్తికాగానే పచ్చిధాన్యాన్ని మిల్లర్లకు అమ్ముకోవడానికి సిద్ధం కావడంతో మిల్లర్ల అగడాలతో అధికారులు జోక్యం చేసుకున్నప్పటికీ, తాము అనుకున్న ధరను అమ్ముకోవడం కానీ, మద్దతు ధర పొందడంలో కానీ విఫలమయ్యారు. రెండు రోజుల ఆందోళనతో. ప్రజా ప్రతినిధులు అధికారుల జోక్యంతో సోమవారం సాయంత్రం 2300 రూపాయలు ధరకు కొంతమంది రైతులు అమ్ముకున్నారు.

వెలవెలబోతున్న, సన్నధాన్యం కొనుగోలు కేంద్రాలు

ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తామని భరోసా ఇస్తూ సన్నధాన్యాలు సాగుకు ప్రోత్సహిస్తూ ప్రభుత్వం మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించి ఈ సీజన్ లో సన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. రైతులు పండించిన సన్నధాన్యం పంటను ఆయా కేంద్రాలలో అమ్ముకోవడానికి ఇష్టపడకపోవడంతో ఉమ్మడి జిల్లాలో నేటి వరకు ఒక్క కేంద్రంలో కూడా ఒక్క కేజీ సన్నధాన్యాన్ని కొనుగోలు చేసిన దాఖలాలు లేవు.

వ్యవసాయ ఖర్చులు పెరిగినాయి .. ధాన్యం ధర తగ్గింది

ముత్యాల రవి. లక్ష్మీదేవి గూడెం వేములపల్లి



గత రెండు, మూడు సంవత్సరాలుగా సన్నధాన్యానికి 2500 నుండి 3200 వరకు ధర ఉంది. కానీ ప్రస్తుత ఖరీఫ్లో మిల్లు యజమానులు 2000 రూపాయల నుంచి 2200 వరకే ధర పెడుతున్నారు. వ్యవసాయ పెట్టుబడి ఖర్చులు పెరిగినయ్. పండించిన ధాన్యానికి మాత్రం ధర పెట్టడం లేదు. అధికారులు, పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదు. పండించిన ధాన్యానికి 3200 చెల్లిస్తేనే గిట్టుబాటు అవుతుంది.

ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు దృష్టి సారించాలి

- దర్తి ఆభ జన జాతీయ ఉత్కర్ష అభియాన్" అమలుపై దృష్టి సారించాలి
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.. వివిధ సమస్యల మీద .(54) ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారులే మండలాల ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తుండడం, అలాగే సంబంధిత ఆర్డీవోలు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ వారి డివిజన్ల పరిధిలోకి వచ్చే ఫిర్యాదులకు సంబంధించిన పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఆయా మండలాల అధికారులతో ఫిర్యాదుల పరిష్కారంపై తగు చర్య తీసుకునే విధంగా ఎప్పటికప్పుడు సమీక్షించాలని చెప్పారు. సామాజిక, ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా ప్రతిరోజు వారికి కేటాయించిన ఇండ్లలో కనీసం 10శాతం ఇండ్లను సర్వే చేయాలన్నారు.

దర్తి ఆభ జన జాతీయ ఉత్కర్ష అభియాన్" అమలుపై దృష్టి సారించాలి

మారుమూల గిరిజన ప్రాంతాలలో సరైన వసతులు లేని నివాస ప్రాంతాలలోని గిరిజనులకు రహదారులు, తాగునీరు ,వైద్యం, ఆరోగ్యం, టెలికామ్, విద్యుత్తు, గృహ నిర్మాణం వంటి కనీస సౌకర్యాలు కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన 'దర్తి ఆభ జన జాతీయ ఉత్కర్ష అభియాన్' అమలుపై దేవరకొండ, మిర్యాలగూడ వంటి గిరిజన ప్రాంతాలలో అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 5 ఏళ్లలో 750 గిరిజన తెగలకు సంబంధించిన 5.36 కోట్ల గిరిజనుల కు లబ్ధి చేకూరనుందని, 26 రాష్ట్రాలు ,4 కేంద్ర పాలిత ప్రాంతాలలో సుమారు 80వేల కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని అమలు చేసే ప్రతిపాదన ఉందని, నల్గొండ జిల్లాలో గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న 52 గ్రామపంచాయతీలలో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు .ఈ నెల 15న దేవరకొండ బంజారా భవన్లో ప్రధానమంత్రి ఆన్లైన్ లైవ్ టెలికాస్ట్ ప్రోగ్రాం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొనే విధంగా చూడాలన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 17 ,18 వ తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్ -3 పరీక్షల నిర్వహణ విషయమై కో-ఆర్డినేషన్ మీటింగ్‌తో పాటు, శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, ఇందుకు అధికారులు సంసిద్ధులు కావాలని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే పత్రాన్ని మార్చాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



సమగ్ర కుటుంబ సర్వేలో వికలాంగులకు సంబంధించిన రకాల వైకల్యాలకు సంబంధించిన అంశాలు లేవని, వెంటనే సర్వే పత్రాన్ని మార్చి అంశాలను నమోదు చేయాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్‌కు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు సుర్వంగ ప్రకాష్ మాట్లాడుతూ కుటుంబ యజమాని , కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరించడానికి పార్ట్ -1 ఫారంలో 13వ నెంబర్ కాలంలో మీరు వికలాంగులా అని అడిగారని, 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 21రకాల వైకల్యాలను గుర్తించిందన్నారు. సర్వే పత్రంలోని కలామ్ 13 లో కోడ్ నింపడానికి షెడ్యూల్ నింపడానికి సూచనలు పేరుతో ప్రత్యేకంగా హ్యాండ్ బుక్ ఇచ్చారు కానీ హ్యాండ్ బుక్‌లో మిగతా వివరాలు సమగ్రంగా ఉన్నప్పటికీ వికలాంగుల వివరాలు మాత్రం సమగ్రంగా లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా చేపట్టిన సర్వేలో 21రకాల వికలాంగులను విస్మరించడం దురదృష్టకరం అన్నారు. 21 రకాల వైకల్యాలను సేకరించకుండా సర్వేకు వస్తున్న సిబ్బందిని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి, జిల్లా కోశాధికారి కొత్త లలిత, ఉపాధ్యక్షులు పిట్ట శ్యాంసుందర్, నాయకులు రాంపల్లి వెంకటేష్ కొంపెల్లి చంద్రమౌళి చంద్రయ్య పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన యాద గిరిగుట్ట రింగ్‌రోడ్డు సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట రింగ్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఫుట్ పాత్ పక్కన గల పొదలలో గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం పడి ఉన్నది. గళ్ళ చొక్కా, నల్ల పాయింట్, కుడి చేతికి కడెం ధరించి ఉన్నారు. మృతదేహం పక్కన బీర్ బాటిల్ ఉంది.శవం పూర్తిగా కుళ్ళి ఉండడంతో క్లూస్ టీమ్‌ను పిలిపించి దర్యాప్తు చేస్తున్నాం. ఇట్టి వ్యక్తి మరణించి సుమారు 10-15 రోజులు కావచ్చు. ఇతని డైరీనీ పరిశీలించగా స్థానిక కన్స్ట్రక్షన్ మేస్త్రీల ఫోన్ నెంబర్ కలదు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి లబ్ధి పొందాలని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ మేరకు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ మద్దతు ధర అదేవిధంగా సన్న రకం ధాన్యానికి అందించే బోనస్తో లబ్ధి పొందాలని సూచించారు. 17శాతం తేమ మించకుండా రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ వందనపు వెంకటేశ్వర్లు డైరెక్టర్లు కాకులారపు భిక్షం రెడ్డి, మజీద్, రవీందర్ రెడ్డి, ఎనగందుల రామచంద్రు, పులుగుజ్జ యాకయ్య పార్టీ నాయకులు మారగాని వెంకటయ్య, కలకోట్ల మల్లేష్, జటంగి లింగయ్య సొసైటీ సిబ్బంది యాదగిరి, ఉమేష్ రైతులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలకేంద్రంలోని పీఏసీఎస్ వద్ద కొనుగోలుకేంద్రాన్ని సోమవారం కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పీఏసీఎస్ సీఈఓ జయేందర్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.మండలంలోని పీఏసీఎస్ సెంటర్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పని హెచ్చరించారు.

పాటలకు స్పీకర్ పెడితే చర్యలు

నవతెలంగాణ-మునగాల

ట్రాక్టర్లకు టేప్ రికార్డర్‌లు అమర్చి సౌండ్ పెడితే చర్యలు తీసుకుంటామని మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ట్రాక్టర్ డ్రైవర్లు పాటలు పెద్దగా వినిపించే సౌండ్ స్పీకర్ పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని చెప్పారు. వెనుక నుంచి వచ్చే వాహనం హారన్ కొట్టినా ట్రాక్టర్ డ్రైవర్లకు వినిపించని పరిస్థితి వుందన్నారు. ట్రాక్టర్ పనులకు వెళ్ళే సమయంలో రైతన్నలు ఎవరూ స్పీకర్లు ఆన్ చేయరాదని చెప్పారు. ఇకపై ఎవరైనా స్పీకర్లు పెట్టుకుని ట్రాక్టర్ నడిపితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పిల్లలమర్రి శివాలయాలకు పోటెత్తిన భక్తజనం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాలకు కార్తీక సోమవారం పురస్కరించుకొని భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామున 3 గంటల నుండే భక్తులు తరలివచ్చి కార్తీక దీపాలు వెలిగించారు. ముందుగా కార్తీక దీపాలు వెలిగించి రుద్రాభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో శివ స్వాములు దీక్షను స్వీకరించారు. పిల్లలమర్రి ఎరకేశ్వర స్వామి దేవాలయంలో సాంబశివున్ని ప్రత్యేకంగా అలంకరించిన రుద్రాక్షలతో దర్శనం ఇచ్చారు.


ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో తన్వీర్ ప్రతిభ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ పట్టణంలోని బొట్టుగూడ ప్రభుత్వ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న లుబ్నం తన్వీర్ విద్యార్థిని మేడ్చల్లో జరిగిన ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్-17 చెస్పోటీలకు ఎంపికై తన ప్రతిభ చాటారని ప్రధానోపాధ్యా యులు తీగల శంకరయ్య తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీలలో తమ ప్రతిభ కనబరిచినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన్వీర్‌కు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బొమ్మపాల గిరిబాబు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



సామజిక ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వేకు ప్రజలుసహకరించాలని మున్సిపల్ డీఈ సత్యారావు అన్నారు. సోమవారం పట్ట ణంలోని 12, 13, 18 వార్డుల్లో జరుగుతున్న సర్వేను పరిశీలించి ఎన్యు మరేటర్లకు తగు సూచనలు ఇచ్చారు. ప్రజలు మీ ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు కుటుంబ సభ్యుల ఆధార్, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకములు అందుబాటులో ఉంచుకొని అడిగిన సమాచారానికి సమాధానం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు ఎండీ. గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఇ మనోజ్‌కుమార్, వార్డు అధికారులు శ్వేతా, సుజాత, నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల రాతలు మారటం లేదు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రభుత్వాలు మారినా గీత కార్మికుల రాతలు మారటం లేదని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మద్దె అంజిబాబు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా విడుదల చేయాలని, ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాళ్లు ఎక్కేక్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది కాళ్లు చేతులు విరగడం, నడుము విరగడం జరుగుతుందని, యేడాదికి సుమారు 85 మంది చెట్టుపై నుంచి జారి పడితే 16 మంది చనిపోతున్నారని తెలిపారు. వారికి ఎక్స్ గ్రేషియా, కార్పొరేషన్ చెక్కులు దాదాపు రెండేళ్లుగా ఇప్పటి వరకు రాకపోవడం చాలా బాధాకరమన్నారు. గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

డిసెంబర్ 2న సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలి

- రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-శాలిగౌరారం



డిసెంబర్ 2న మిర్యాలగూడలో నిర్వహించే సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలో ఆ పార్టీ మండల మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు జిల్లా కార్యదర్శి సభ్యులు కందాల ప్రమీల హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో మిర్యాలగూడలో సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. డిసెంబర్ 2న నిర్వహించే బహిరంగ సభకు బివి.రాఘవులు, తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, నాయకులు అందరూ హాజరవుతున్నారు. ఈ మహాసభను విజయవంతం చేయడానికి, అన్నిగ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పెద్ద ఎత్తున మిర్యాలగూడలో జరిగే భారీ బహిరంగ సభకు గ్రామ గ్రామాన ఇంటింటికి సభ్యులందరూ కదిరి రావాలని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. దేశంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదాన్ని మతతత్వాన్ని ప్రజలలో పెంచి పోషిస్తూ దేశ సమాఖ్యత సమగ్రతను దెబ్బతీస్తున్నదన్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసి ప్రజల హక్కులను కాలరాయాలని చూస్తున్నదన్నారు. ప్రజలందరినీ అశాస్త్రీయమైన సనాతన పద్ధతుల వైపు నడిపిస్తున్నారని ఈవిదానాలకు వ్యతిరేకంగా ప్రజలలో శాస్త్రీయ మైన ఆలోచనలు పెంచాలని తెలియజేశారు. జమిలీ ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాల రాయాలని చూస్తున్నదని ఈ విధానాన్ని సీపీఐ(ఎం) పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. తెలంగాణలో ప్రజలకుఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. శాలిగౌరారం మండలంలో రోడ్లు అస్త వ్యవస్థ గా ఉన్నాయి, ఇక్కడ అన్ని వి కూడా బీట్టి రోడ్లుగా లేవు ఇక్కడ గెలిచినటువంటి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్, తక్షణమే నిధులు తీసుకువచ్చి మండలాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. జిల్లా కార్యదర్శి సభ్యులు కందాల ప్రమీల మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లావ్యాప్తంగా ఓరి, పత్తి గాని ప్రధానమైన పంటలు అకాల వర్షాల వల్ల ఐకేపీ సెంటర్లలో ధాన్యం, వర్షానికి తడిసి వడ్లు కాంట పెట్టే పరిస్థితి లేదు రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారు కాంటా పెట్టినా కూడా మిల్లులకి అలెర్ట్ చేయడం లేదు రైతులు హస్తవ్యవస్థ పడుతూ రైతులకు మద్దతు ధర ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లోసీనియర్ నాయకులు గుడిపల్లి రాంరెడ్డి జండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, మండల కమిటీ సభ్యులు మక్కా బుచ్చి రాములు జగన్ కారింగుల వెంకన్న ఎర్ర రమేష్, కల్లూరి లింగయ్య సిరిపంగి అంజయ్య, అంకర్ల కొమరయ్య ఆకుల భద్రయ్య, సైదులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వెలవెల బోతున్న కొనుగోలు కేంద్రాలు

- ధాన్యాన్ని ఐకేపీలకు అమ్మని రైతులు
- ధాన్యం ఆరబెట్టలేమంటూ మిల్లర్లకు అమ్ముకుంటున్న వైనం
- పచ్చి ధాన్యానికే మంచి గిరాకి

నవతెలంగాణ-మునగాల



కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలు లేకపోవడంతో వెలవెల బోతున్నాయి. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్మేందుకు ఇష్టపడటం లేదు. మండలంలో ధాన్యం కేంద్రాలను ప్రారంభించి మూడు వారాలు దాటింది. 11 రెవెన్యూ గ్రామాల పరధిలో 4 పిఎసిఎస్ ద్వారా ఐదు సెంటర్లు, ఐకెపి ద్వా రా 3.మొత్తం ఎనిమిది సెంటర్లను ఏర్పాటు చేశారు. పొలాల నూర్పిడీలు 50శాతం వరకు పూర్తి కావస్తున్నా ఇంత వరకు అమ్మకానికి ఒక్క గింజ కూడా సెంటర్లకు రాలేదు. కోనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలంటే 17శాతం డ్రై అయ్యో వరకు వడ్లను ఎండబెట్టాలి. ఈ ఆరబెట్టే తతంగం రైతుకు చాలా శ్రమతో కూడుకున్న పని. మిషన్లతో కోసిన పచ్చి ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వార కల్లాల్లోకి తరలించాలి. యిందుకు ట్రాక్టర్లకు కిరాయి చెల్లించాలి. వడ్లను ఆరపోయాలంటే నేలపైన ప్లాస్టిక్ పట్టాలు వేయాలి. ఒక్కొక్క పట్టాకు రోజుకు 20 రూపాయల కిరాయి. మొత్తం 50 పట్టాలు అవసరం అవుతాయి. వడ్లు డ్రై చేయాలంటే రోజుకు వెయ్యి చొప్పున ఖర్చు అవుతుంది. ఇలా ఐదు లేక ఆరు రోజులు ఆరదీస్తే 6వేల వరకు పట్టా కిరాయిలు అవుతున్నాయి. కాంటా పురి కోస ఖర్చులు రైతే భరించాలి. ఇది ఇలా వుండగా ధాన్యం తూకం వేయాలంటే వ్యవసాయ అధికారులు ప్యాడీ నాణ్యతను సర్టిఫై చేయాలి. వడ్లలో తేమ, తాలు, మట్టి, మ్యాచర్ లేనట్లుగా సూచించాలి. ఇంత చేసినా ధాన్యం వెంటనే కాంటా వేసే నమ్మకం లేదు. సీరియల్ రావాలంటూ, గన్ని బ్యాగులు లేవని, తూకాలు కాక రైతులు తిప్పలు పడుతుంటారు. అదే సమయంలో వర్షాలు వస్తే ఆర దీసిన ధాన్యం తడిసి పోతుందని రైతులు భయపడుతున్నారు. ఇన్ని తంటాలు పడ్డా సన్నరకం వరి ధాన్యానికి ప్రభుత్వం ఎ గ్రేడ్‌కు రూ.2320, బి గ్రేడ్ రకానికి రూ.2,300లు మాత్రమే వున్నాయి. ఇది గాక రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ మరో రూ.500 బోనస్ ఇస్తామన్నా రైతులు అమ్మేందుకు ముందుకు రావటం లేదు. దీంతో కోనుగోలు కేంద్రాలు బోసి బోయి కనిపిస్తున్నాయి.

పచ్చి ధాన్యం అమ్మితేనే గిట్టుబాటు

పచ్చి ధాన్యం అమ్ముకుంటెనే గిట్టు బాటుగా వుంటుందని రైతులు పెర్కొంటున్నారు. పచ్చి ధాన్యాన్ని మిల్లర్లకు అమ్ముకుంటే క్వింటాల్‌కు 22నుంచి 23వందల వరకు రైతుకు ధర లభిస్తుంది. ఆరబెట్టి కోనుగోలు కేంద్రాలకు విక్రయిస్తే క్వింటాల్‌కు 2320 ధర ఇస్తారు. అలాంటప్పుడు ఆరబెట్టి కోనుగోలు కేంద్రాల్లో ఎందుకు అమ్ము కోవడం అని రైతులు చర్చించుకుంటున్నారు. యాబై, వంద ధరలో వ్యత్యాసం వున్నా తూకంలో కలిసి వస్తుందని రైతులు పచ్చి వడ్లనే ప్రయివేటు వ్యాపారుస్తులకే అమ్ముకుంటున్నారు. 30శాతం వరకు ధాన్యంలో తేమ శాతం వున్నప్పటికి రైతులు నుండి వ్యాపారులు కోనుగోలు చేస్తున్నారు. సన్నరకం బియ్యాలకు మంచి గిరాకి పలుకుతుండటంతో మిల్లర్లు రైతుల నుంచి అయినకాడికివడ్లను కోనుగోలు చేస్తున్నారు. గత మూడు నాలుగు రోజులుగా వరి కోతలు ముమ్మరం కావటం వ్యాపారులు ధాన్యం ధరలను తగ్గించారని రైతులు తెలుపుతున్నారు. వంద నుంచి నూటా యాబై వరకు ధరలు తగ్గటంతో రైతులు దిగులు చెందుతున్నారు. ధాన్యానికి ధరలు తగ్గకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం

నవతెలంగాణ-కోదాడటౌన్

స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న గ్రహీత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మైనార్టీ సెల్ డివిజన్ అధ్యక్షులు షేక్ బాజాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎంఏ జబ్బార్ హాజరై అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప మహనీయుడు అని సమైక్య భారతావానికి ఎనలేని కృషి చేశాడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాజాన్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బషీర్, వార్డ్ కౌన్సిలర్లు షాబుద్దీన్, ఖాజా, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎస్దాని, ఉపాధ్యక్షులు అలీ ,నజీర్, మండల పార్టీ అధ్యక్షుడు ఖలీల్, 15, 16 వార్డు ఇంచార్జ్ జహీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబా, ఫయాజ్, మాజీ కౌన్సిలర్ షమ్మీ మాజీ కో ఆప్షన్ బాగ్దాద్, షఫీ, అహ్మద్, మౌలానా, మౌలాలి, కాసిం, మాజీ కౌన్సిలర్ షమ్మీ, మండల నాయకులు ఎండి హసన్ పాల్గొన్నారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | నవంబర్ 12, 2024 | www.navatelangana.com

సమగ్ర సర్వేను పరిశీలించిన ఎంఈఓ తరి రాము

నవతెలంగాణ-పెద్దవూర

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో భాగంగా మూడవరోజు పర్వేదుల, ఉట్లపల్లి లో గ్రామంలో చెపడుతున్న సర్వే ను సోమవారం మండల విద్యాధికారి తరి రాము పరిశీలించి తగు సలహాలు సూచనలు ఇచ్చారు.ఈసందర్భంగా సర్వే వల్ల వస్తున్న సమస్యలు, ప్రజల స్పందన ను సర్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఈసర్వే లో పాల్గొనాలని కోరారు. సర్వే వలన రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాల ఆర్థిక, సామాజిక అంశాలను అధ్యయనం చేసి ప్రజలకు మేలు చేయాలని సంకల్పించి నందున అందరూ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కు సహకరించాలని అన్నారు. ప్రతి రోజు సర్వే అధికారులకు ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేసి ఈ నెల 18 వతేది వరకు ముగించాలని కోరారు.

భరత నాట్యంలో రాణిస్తున్న చిన్నారి



నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని నాగార్జున సిమెంట్స్ పాఠశాలలో ఫస్ట్ క్లాస్ చదువుతున్న భూమా సోహితారెడ్డి భరతనాట్యంలో రాణిస్తోంది. సోమవారం మేళచెరువు శివాలయంలో ఇచ్చిన ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. ఈ విషయమై పరిశ్రమ అధికారిగా పనిచేస్తున్న సోహిత తండ్రి భూమా దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండి పాఠశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో భరతనాట్యం ప్రదర్శిస్తుందని, ఇటీవల శ్రీశైలం దేవస్థానంలో భరతనాట్యం చేసి మన్ననలు పొందినట్లు తెలిపారు.

మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : డీఎస్ఓ



నవతెలంగాణ-మిర్యాలగూడ

మద్దతు దొరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం పట్టణంలోని సూర్య తేజ, ఆర్ఎస్వి మహర్షి, సూర్య, ఆంజనేయ రైస్ మిల్లులను ఆయన తనిఖీ చేశారు. ధర, ఇతర సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమ, పొట్టు, తాలు ఉన్నాయని సాకు చెప్పి ధర తగ్గించి రైతులకు అన్యాయం చేస్తే ఉరుకోబోమన్నారు. కచ్చితంగా ధాన్యానికి మద్దతు ఇవ్వాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలిగించకూడదన్నారు. ఏరోజుకారోజు వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ధర విషయంలో రైతులకు అన్యాయం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి మిల్లు కొనుగోలు విషయంలో రికార్డుల నిర్వహణ చేయాలన్నారు. నివేదికను ప్రతిరోజు సంబంధిత అధికారులకు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం హరీష్ తాసిల్దార్ హరిబాబు సివిల్ సప్లై డిటి జావీద్‌పాల్గొన్నారు.

విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.7వేల కోట్లను విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరామ్‌దేవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గాంధీపార్కులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల సమస్యలు పట్టించుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రాక విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.సంక్షేమహాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షలా 50వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎడ్ల మాలింగం అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో నాయకులు హరికృష్ణ, వీరేందర్, మహదేవ్, నిఖిల్, భాస్కర్, మణికంఠపాల్గొన్నారు.

పాండాల మహేశ్వర్‌కు విశిష్ట ప్రతిభాపురస్కారం



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం తెలుగు సాహిత్య కళాపీఠం 14 వ వార్షికోత్సవం కళాత్మకంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రముఖ తెలుగుకవి శ్రీ ఓలేటి పార్వతీశం సభా అధ్యక్షులుగా తెలుగు సాహిత్య కళాపీఠం అధ్యక్షులు సహస్రపద్య కంఠీరవ బిరుదాంకితులు శ్రీచిక్కరామదాసు మరియు కుర్మిళ్ళ నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కవి సమ్మేళనం జరిగింది. వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న ప్రముఖులకు విశిష్ట ప్రతిభా పురస్కారం 2024 ప్రధానంచేయడం జరిగింది.భూదాన్‌పోచంపల్లి మోడల్ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తూ సాహిత్య సేవ చేస్తూ సమాజోన్నతికి కృషి చేస్తున్న డా.పాండాల మహేశ్వర్ తెలుగు సాహిత్య కళాపీఠం ప్రతిభా పురస్కారం-2024 అందుకున్నారు.ఈ అవార్డు రావడం నాకు మరింత బాధ్యతను పెంచిందని భావిస్తున్నానని కవి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బతుకమ్మ రాజశేఖర్ ఈటల సమ్మన్న పట్టాల అశోక్,బద్దం నరసింహగౌడ్,మౌన శ్రీ మల్లిక్, వందల మంది సాహితీ వేత్తలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా సర్వీస్ రోడ్డు



నవతెలంగాణ-బీబీనగర్

మండల పరిధిలోని గూడూరు టోల్‌ప్లాజా వద్ద నుండి హైదరాబాద్ వైపు వెళ్లే సర్వీస్ రోడ్డు పూర్తిగా ప్రమాదకరంగా మారింది.గత ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్లు ఏపు గా పెరిగి సర్వీస్ రోడ్డు పై వాహనదారులకు ప్రమాదకరంగా మారిపోయాయి.టోల్‌ప్లాజా నుండి బీబీనగర్ పోలీస్‌స్టేషన్ వైపు వచ్చే రోడ్డు సగానికి పైగా చెట్లకొమ్మలతో అడ్డంగా ఉన్నాయి.ఎదురు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా ఉండటంతో వాహనదారులకు ప్రమాదకరంగా ఉంది.ఏ సమయాన ఎలాంటి ప్రమాదం ఎదురవుతుందోనన్న భయాం దోళనలో వాహనదారులు ఉన్నారు.వెంటనే టోల్‌ప్లాజా నిర్వాహకులు, సంబంధిత అధికారులు సర్వీస్ రోడ్డుపై కి వచ్చిన చెట్లా కొమ్మలను తొలగించి రోడ్డును పూర్తిస్థాయిలో ఊపయోగించుకునే విధంగా పనులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.లేనిచో రాత్రి సమయంలో ప్రమాదం ఉంచి ఉంది,తస్మా జాగ్రత్తగా ఉండాలని నిత్యం సర్వీస్‌రోడ్‌పై ప్రయాణించే వాహనదారులు పేర్కొంటున్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



నవతెలంగాణ-తుర్కపల్లి

రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని దళాలను నమ్మి మోసపోవద్దని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధి లోని తిరుమలాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నర్సింహారెడ్డి, తహసీల్దార్ దేశ్యానాయక్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు, డీసీఏఓ ప్రవీణ్ ,సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఝాన్సీ లక్ష్మీబాయి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టునాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడభాస్కర్‌రెడ్డి,ఏఈఓ ఉమారాణి ,పంచాయతీ కార్యదర్శి జ్యోతి పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఆత్మబంధు..!

నవతెలంగాణ -పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మబంధు కార్యక్రమంలో భాగంగా మృతిచెందిన వారి కుటుంబాలకు సోమవారం భోజనాలు పంపిణీచేశారు. హాలియా మున్సిపాలిటీ బహదూర్ నేపాలి, త్రిపురారం మండలం సూత్యతండా ధనావత్ మోతి,గుర్రపూడు మండలం పాల్వాయి గ్రామానికి చెందినమామిళ్ళ వెంకటేశ్వర్లు, పెద్దవూర మండలం రామన్న గూడెం తాండకు చెందిన రమావత్ చంద్యా, పెద్దవూర మండలం పులిచర్లకు చెందినబాలగోని సర్వయ్య మృతిచెందారు. ఒక్కోక్క కుటుంబానికి 100 ఉచితంగా భోజనాలు ఏర్పాట్లు చేశారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరారు.

డీవైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-చిట్యాల

డీవైఎఫ్క్మి ఆవిర్భావ దినోత్సం ఆదివారం మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ దేశంలో ఎక్కువ సభ్యత్వంతో అతిపెద్ద యువజన సంఘంగా డీవైఎఫ్ఐ ఉందన్నారు. దేశంలో యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి వడ్డగాని మహేష్, నాయకులు మెట్టు నరసింహ, మెట్టు పరమేష్ ,దేశ బోయిన నరసింహ, ఆడెపు రమేష్ ,గడ్డం నర్సిరెడ్డి ,ఆరూరి నరసింహ, ఏరుకొండ బసవయ్య,బాత రాజు గోపాల్, కూరాకుల బాలు, గోలి సాయికిరణ్, మెట్టు వెంకటేష్, ప్రమోద్ మహేష్ సతీష్ ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

నవతెలంగాణ-కోదాడటౌన్



అయ్యప్ప స్వాములకు గత 10 ఏండ్లుగా నిత్యాన్నదానంలో భాగంగా సన్నిధానంలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రముఖ న్యాయవాది కాంగ్రెస్ నాయకులు గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర, తెలంగాణ బోర్డర్, మూడు జిల్లాల సరిహద్దు, కోదాడ పట్టణంలో వివిధ ప్రాంతాల నుండి పని నిమిత్తం వచ్చే స్వాముల ఆకలి తీర్చాలి అనే సంకల్పంతో గాలి శ్రీనివాస్ నాయుడు వారి సోదరుడు గాలి రమేష్ నాయుడు పేరు మీద గత 10 ఏండ్లుగా ప్రతి యేటా సుమారు 40 నుండి 50 వేల మంది స్వాములకు అన్నదానం చెయ్యడం జరుగుతుందన్నారు. స్వాములకు అన్నదాతలుగా ఓరుగంటి రాంప్రసాద్, మాధవి దంపతులు అన్నదాతలుగా వ్యవరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు, సూర్య రెడ్డి, బిఎస్ఎన్ఎల్ శేఖర్ పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో ఏఈఓలు చురుకైన పాత్ర పోషించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ధాన్యం సేకరణలో వ్యవసాయ విస్తరణ అధికారులు చురుకైన పాత్ర పోషించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సోమవారం ఉదయాదిత్య భవన్‌లో ధాన్యం సేకరణ పై నిర్వహించిన సమావేశానికి ఆమె హాజరై వ్యవసాయ విస్తరణ అధికారులకు పలు సూచనలు చేశారు. ఏఈఓ లు తప్పనిసరిగా వారి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలును ప్రతిరోజు పర్యవేక్షించాలని, ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులకు సహకరించాలని, నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే సరైన తేమశాతంతో కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని తెలిపారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా ఇటు రైతులను, అటు కేంద్రం నిర్వాహకులను అప్రమత్తం చేయడమే కాకుండా ,టార్పాలిన్లు, తూకం యంత్రాలు, అన్ని సిద్ధంగా ఉండేలా చూడాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తలెత్తే సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని, ధాన్యం సేకరణ పట్ల ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యంగా ఉండవద్దని ఆమె తెలిపారు. సన్న రకం ధాన్యాన్ని నిర్ధారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన క్యాలిపర్స్ పై వ్యవసాయ విస్తరణ అధికారులకు ఈ సందర్భంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలోఅదరపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ,తదితరులు హాజరయ్యారు.

పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం కృషి



- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో మెడికవర్, అపోలో, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, సురక్ష వివిధ హస్పటల్ డాక్టర్ల వారి సహకారంతో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు ఆయన ప్రారంభించారు..ఈ వైద్య శిబిరంలో అధికారులకు, సిబ్బందికి నిపుణులైన కార్డియాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజిషియన్, జనరల్ సర్జరీ, ఆప్తాల్మిక్, గైనకాలజీ, ఈ ఎన్ టి వైద్యులతో సుమారు 1000 మంది సిబ్బందికి పరీక్షలు నిర్వహించి, వైద్యులు తగు సూచనలు, సలహాలు, కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ వారి సహకారంతో మందులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది విధులతో పాటు ఆరోగ్య దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి రోజూ వ్యాయామం, నడక, యోగాలాంటివి రోజువారీ దిన చర్యలో బాగం చేసుకోవాలన్నారు. హెల్త్ క్యాంపునకు సహకరించిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మిర్యాలగూడ దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోనీ సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్,ఎస్బి డిఎస్పీ రమేష్,నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, మెడికేర్ కార్డియాలిస్ట్ డాక్టర్ శ్రీధర్, అపోలో డాక్టర్ సల్మాన్, డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్లారావు, సురక్ష హాస్పిటల్ డాక్టర్ రమేష్, డీసీహెచ్ఎస్ డాక్టర్ మాతృ, విశ్వ హృదయ హాస్పిటల్ డాక్టర్ నరహరి,డ్రగ్ అండ్ కెమిస్ట్రీ ప్రెసిడెంట్ పరమాత్మ ,సిఐలు రాఘవరావు, డానియల్, సైదులు, రాజశేఖర్, కొండల్ రెడ్డి, రాజు,ఆర్ఐలు సంతోష్, హరిబాబు, సురప్ప నాయుడు, ఎస్ఐలు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు , సిబ్బంది పాల్గొన్నారు.

శ్రమదోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలు, మారిన కార్మిక చట్టాల నేపథ్యంలో శ్రమ దోపిడీ పెరుగు తుందని , కార్మికులు ఉద్యమించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ పిలుపునిచ్చారు. ఆ సంఘం నల్లగొండ జిల్లా శిక్షణా తరగతులు సోమవారం మిర్యాలగూడ లోని కరీం ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయీద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ పాలనలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల కింద కార్మికులు బానిసలుగా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మోడీకి కార్పొరేట్ల రక్షణ తప్ప కార్మిక సంక్షేమం తెలియదన్నారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రపంచీకరణ, మతోన్మాదం, కార్మిక చట్టాల సవరణ ఇప్పుడు -అత్యంత వేగంగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీనిని ప్రతిఘటించేందుకు సమరశీల పోరాటాలకు కార్మిక -వర్గం సిద్ధం కావాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఉద్యమ నేపథ్యం కార్మికుల సమస్యలు పోరాట మార్గాలపై దశ దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్ కె ఎస్ రెడ్డి పానం వెంకట్రావు సహాయ కార్యదర్శులు నూనె వెంకటేశ్వర్లు దోటి వెంకన్న జిల్లా కోశాధికారి దోనకొండ వెంకటేశ్వర్లు జిల్లా యాదయ్య ,డీ లింగా నాయక్ వలపట్ల వెంకన్న,శంతాబాయి, డి రాణి. సుజిత ,వనజలి వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేం



- ఆర్డీఓ అశోక్ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ ప్రాంతీయ ప్రతినిధి

భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివని నల్గొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి అన్నారు . మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్‌బిసిలో ఉన్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో ఏర్పాటుచేసిన అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ దినోత్సం కార్యక్రమంలో ఆయన మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అనం తరం ఆయన మాట్లాడారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ప్రభుత్వము ప్రతి సంవత్సరం నవంబర్ 11న మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తదితరులు హాజరయ్యారు.

కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి: ఏపీఎం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఏపీఎం నర్సింహా అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సోమవారం మండలంలోని నాయకుని తండలో చేస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించా లని, ఎన్యుమరేటర్లకు అడిగే ప్రశ్నలకు ఆధార్ కార్డులు,రేషన్ కార్డులు, ధరణి పాస్ బుక్ తదితర సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, ఉపాధ్యాయులు పెరిక అంజయ్య, రామాచారి, గ్రామ నాయకులు నాగేందర్ నాయక్, బిచ్యాలు నాయక్, ముని, ఛాంప్లా, శంకర్, దేవుల, తులచ, మంగ, తదితరులు పాల్గొన్నారు.



పోస్టల్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- పోస్టల్ ఇన్స్పెక్టర్ గౌని సురేష్ గౌడ్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పోస్టల్ శాఖ ద్వారా అందచేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్నగర్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ గౌని సురేష్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని లింగాల, మేడారం గ్రామాల్లోని బ్రాంచి తపాలా కార్యాలయాలను సోమవారం తనిఖీ చేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం వరం లాంటిదని, అప్పుడే పుట్టిన బాలికల నుండి పది సంవత్సరాల లోపు బాలికలకు ఈ ఖాతాలో మినిమం రూ.250 లతో ప్రారంభించవచ్చని సంవత్సరానికి 1,50,000 వరకు జమ చేయవచ్చని తెలిపారు. 8.2% చక్ర వడ్డీ లభిస్తుందని, అప్పుడే పుట్టిన బాలికలకు ఖాతా ప్రారంభిస్తే 15 సంవత్సరాలు చెల్లించిన తర్వాత ఆరు సంవత్సరాలు నిల్వ ఉంచినట్లయితే బాలిక 21వ సంవత్సరానికి ఇందులో జమ చేసిన అమౌంట్‌కు మెచ్యూరిటీ లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా వారి చదువుల కోసం 18వ సంవత్సరం డిపాజిట్ చేసిన అమౌంట్ నుండి సగం అమౌంట్ను డ్రా చేసుకోవచ్చని తెలిపారు. నెలకు రూ.వెయ్యి చెల్లించిన ఖాతాదారులకు మొత్తం చెల్లించిన అమౌంటు లక్షా 80 వేలు కాగా ప్రభుత్వం అందించే వడ్డీ 3లక్షల 74 వేల 613 రూపాయలు కలిపి 5 లక్షల 54 వేల 613 రూపాయలు మెచ్యూరిటీ నాటికి అమౌంట్ చేతికి అందుతుందని ఆడపిల్లల వివాహానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆడపిల్లలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని వెంటనే దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్ లో ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిపిఎంలు పెండెం తిరపయ్య, చవగాని రాంబాబు, ఏబిపిఎం చలిగంటి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



మహిళా హక్కుల సాధనకు ప్రజా పోరాటాలే పరిష్కార మార్గాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఐక్యరాజ్యసమితి మహిళల హక్కులే మానవ హక్కులను పిలుపునిచ్చినప్పటికీ దేశంలో మహిళకు దక్కాల్సిన గౌరవం దక్కడం లేదని, మహిళా హక్కుల సాధనకై ప్రజా పోరాటాలే పరిష్కార మార్గాలని భారత జాతీయ మహిళా సమాఖ్యజిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ అన్నారు. సోమవారం మహిళా సమాఖ్య యాదగిరిగుట్ట మండల కార్యదర్శి ఆర్య పుష్ప అధ్యక్షతన యాదగిరిగుట్టలో జరిగిన భారత జాతీయ మహిళా సమాఖ్య జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడారు.పాలకులు ఓటు బ్యాంకు రాజకీయాలు అవలంబిస్తూ అరకొర సంక్షేమ పథకాలను మహిళలకు ప్రవేశపెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థ ను నిర్వీర్యం చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్థికంగా రాజకీయంగా సాంఘికంగా ప్రభుత్వప్రయివేట్‌రంగాల్లో సమాన భాగస్వామ్యాన్ని అందజేయాల్సిన పాలకవర్గాలు మహిళలను వివక్షతో అసమానతలను నెలకొల్పు తున్నారన్నారు.అసమానతల్ని రుగ్మతల్ని చేధించడానికి బలమైన మహిళా సమైక్య ఉద్యమాన్ని నిర్మించి మహిళల హక్కుల్ని, సాధికారతను సాధించాలని పిలుపునిచ్చారు. డిగ్రీ స్థాయి వరకు ఉచిత విద్యను అందించి స్థానికంగా ప్రకృతి వనరుల వినియోగంతో పారిశ్రామిక కేంద్రాలను ఏర్పాటు చేసి స్థానిక మహిళకు ఉపాధి కల్పించినప్పుడే ఆర్థిక స్వేచ్ఛ స్వాతంత్రాలు వర్ధిల్లుతుంటాయని పేర్కొన్నారు.పేద మహిళలను గుర్తించి పక్కా గృహాలు కట్టించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మునుకుంట్ల నరసమ్మ, రాగుల విజయలక్ష్మి, పద్మ, నంద లక్ష్మి నాగమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎస్బీఐ బ్యాంకు ముందు నేత కార్మికుల నిరసన

ఆలేరుటౌన్:రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన త్రిఫ్ట్ పథకం ద్వారా మంజూరైన డబ్బులను ప్రభుత్వం విడుదల చేసిందని, అధికారికంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా చేనేత కళాకారులు చెక్కులు తీసుకోగా ఎస్బీఐ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇవ్వడం లేదని ఆరోపిస్తూ అన్నల కేంద్రంలో సోమవారం చేనేత కార్మికులు ఆ బ్యాంకు ముందు నిరసన తెలియజేశారు.60 రోజుల నుండి రేపు, వారం రోజులు అని జాప్యం చేస్తూ చేనేత కళాకారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రావాల్సిన త్రిఫ్ట్ డబ్బులు వారి సేవింగ్ అకౌంట్‌లో జమ చేయకపోగా సిబ్బంది లేరని,రోజులు గడుపుతున్నారని, చేనేత కళాకారులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు.చేనేత కార్మికుల ఖాతాలలో వెంటనే డబ్బులు జమ చేయాలని నినాదాలు చేశారు. బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్ వారం రోజులలోగా డబ్బులు జమ అయ్యేలా చూస్తామని చేనేత కార్మికుల హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం ఆలేరు పట్టణ పద్మశాలి అధ్యక్షుడు పి.శ్రీనివాస్, అధ్యక్షులు జి రాజు ,ప్రధాన కార్యదర్శి ఎం శ్రీధర్, ఆర్.హనుమంతు,సిద్దులు, గిరిప్రసాద్, రమేష్,జి అశోక్ , ఎ నరసింహులు, బి ఆంజనేయులు , సీహెచ్.వేణుగోపాల్, యాదగిరి, మార్కండేయ, వెంకటేష్, కృష్ణమూర్తి, సత్యనారాయణ , మనోహర్ , బద్రి, నాగరాజు, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ అమర వీరులకు నివాళులర్పించిన వినయ్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు వాసికర్ల వినయ్ రెడ్డి అటవీ అమరవీరుల కు నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ.. అటవీ సంపదను కాపాడే క్రమంలో ఎందరో ఉద్యోగులు బలయ్యారని అన్నారు. వారి త్యాగాలను స్మరిస్తూ సెప్టెంబర్ 11న అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అటవీ సంపదను పరిరక్షించడంలో ఉద్యోగులు కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగుతూ అటవీ సంపదను పరిరక్షించాలని, పర్యావరణ సమతుల్యత కాపాడాలని పిలుపునిచ్చారు.

కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి కోమటిరెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి కోమటిరెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బీఆర్ ఎస్వి మూసి పర్యటనకు వచ్చి కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి వెంకట్ రెడ్డి వ్యాఖ్యలు ఖండిస్తూ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎదురుగా దిష్టిబొమ్మను ధగ్ధం చెయ్యడం చేశారు ఈ సందర్భంగా %దీక్ష్మూఎ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్ మాట్లాడుతూ 14 సంవత్సరములు పోరాడి తెలంగాణ సాధించిన కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చెయ్యడం దారుణమని తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమములో యూనివర్సిటీ అధ్యక్షుడు వాడపల్లి నవీన్,జెట్టి శివప్రసాద్, వల్లమల్ల సూర్య ప్రకాష్, చేదుబుడ్డి రాంబాబు తధితరులు పాల్గొన్నారు.

విద్య తోనే సమగ్ర వికాసం సాధ్యం

నకిరేకల్: విద్యార్థులు ఆలోచనాశక్తిని, సృజనాత్మకతను, వ్యవస్థాపనా సామర్థ్యాలను అలవరచుకొని ఆదర్శ యువతగా రూపొందడమే అబుల్ కలాం ఆజాద్ స్వప్నమని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.నాగు అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం నిర్వహించిన జాతీయ విద్యాదినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి నాగు మాట్లాడారు. విద్యతోనే సమగ్ర వికాసం సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎన్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హరిత, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి , శంకర్,శ్రీను, ఉపేందర్,సతీష్, నర్సింహాచారి, శివశంకర్ కార్యాలయ సిబ్బంది వెంకన్న, సయ్యద్, కార్తీక్ పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రుద్ర హెూమం

నకిరేకల్:నకిరేకల్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం నిర్మాణ పునః ప్రారంభోత్సవం సందర్భంగా రుద్ర హెూమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి అధ్యక్షులు మూడుదుడ్ల కృష్ణమూర్తి, కార్యదర్శి బోనగిరి యాదగిరి, కోశాధికారి అలువాల నరేందర్, ఉపాధ్యక్షులు సామల గౌరయ్య, చిట్టీపోలు శివలింగం, సహాయకార్యదర్శి గడ్డం ఉపేందర్ దేవాలయకమిటీ అధ్యక్షులు పెండెం సదానందం , ప్రధానకార్యదర్శి రావిరాల యాదగిరి, ఉపాధ్యక్షులు పాపని చంద్రయ్య, పున్న బిక్షపతి, కోశాధికారి కైరం కొండ కిషన్, రావిరాల మల్లయ్య, గుర్రం అంతయ్య, యలగందుల క్రిష్ణమూర్తి, దుస్స సత్యనారాయణ, పెండెం రాములు, దొంత వెంకటేశ్వర్లు, చిట్టీపోలు యాదగిరి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో రెండవ స్థానంలో నిలిచిన ఆకాంక్ష హైస్కూల్ విద్యార్థి

హాలియా :అనుముల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆకాంక్ష ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం పవన్ ఈనెల 7 8 9 తేదీలలో తెలంగాణ రాష్ట్ర 68వ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా మాదాపూర్ కేంద్రంలో నిర్వహించిన అండర్ 14 కబడ్డీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నల్లగొండ జట్టు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఇందులో ఏం పవన్ ఉత్తమ ప్రతిభను కనబరిచాడు ఈ సందర్భంగా ఆకాంక్ష పాఠశాల కరస్పాండెంట్ మేడిపల్లి మోహన్ రావు గారు ప్రిన్సిపల్ రవీందర్ యాదవ్ గారు డైరెక్టర్లు ఉన్నం శ్రీనుబాబు ,శ్రీనివాస్ గార్లు మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ యాదవ్ మరియు ఉపాధ్యాయ బృందం ఎం పవన్ ను ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన టైం స్కూల్ విద్యార్థిని

హాలియా : అనుముల మున్సిపాలిటీ పరిధిలో వున్నా టైం స్కూల్ లో చదువుతున్నా సముక్త ఈ నెల 8,9,10 తేదీలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర 7 వ %చీజు దీూూా% పోటీలో ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ లో జరిగిన పోటీలలో నల్లగొండ జిల్లా ప్రధమ స్థానం లో నిలిచెందుకు ముఖ్య పాత్ర వహించింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ మంద నరేందర్ రెడ్డి గారు కత్తి కోటిరెడ్డి గారు పీఈటీ లు సముక్త ని అభినందనలు తెలియజేశారు.

గ్రంథాలయానికి బుక్స్ బహూకరణ

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలంలోని నిమ్మికల్ గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే-అంబేద్కర్ గ్రంథాలయానికి, అదే గ్రామానికి చెందిన గంపల రాంబాబు పోలీస్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. గ్రామంలో ఉన్న గ్రంథాలయానికి తనవంతుగా పోలీసు పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న వారికీ బుక్‌సెట్‌ను మనం ఫౌండేషన్ అధ్యక్షులు గంపల కృపాకర్‌కి అందించారు. బుక్స్ అందజేసిన రాంబాబుకి మనం ఫౌండేషన్ తరుపునా ధన్యవాదములు తెలియజేశాడు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

నవతెలంగాణ-డిండి

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం డిండి ప్రాజెక్టు లో జిల్లా మత్స్యశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి ఉచిత చేప పిల్లలను ఆయన వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తూ కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి చేప పిల్లలను పంపిణీ కార్యక్రమం ఎంతోగాను ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నాయిని జమున మాధవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, సొసైటీ చైర్మెన్ మేకల కాశన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, పీఏసీఎస్ చైర్మెన్ తూం నాగార్జునరెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో వెంకన్న, మాత్స్యశాఖ అధికారి మారయ్య, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్ రావు, మాజి సర్పంచ్ లక్పతి నాయక్, సీపీఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారుల సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులుగా వెంకటేశం, ముత్యాలు

నవతెలంగాణ-మునుగోడు

చేతి వృత్తిదారుల సంఘం నియోజకవర్గ మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన వరికుప్పల ముత్యాలు, అధ్యక్షునిగా గట్టుప్పల్ మండలానికి కేంద్రానికి చెందిన కర్నాటి వెంకటేశం ను ఆదివారం మండల కేంద్రంలో జరిగిన మునుగోడు నియోజకవర్గం స్థాయి సమావేశంలో చేతి వృత్తిదరుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం, గంజి మురళీధర్ సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ముత్యాలు, వెంకటేష్ మాట్లాడుతూ చేతివృత్తుల ను కాపాడుకునేందుకు వృత్తి శిక్షణ తరగతులను ప్రతి మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వృత్తిదారులకు ప్రభుత్వ సబ్సిడీ లోన్లు ఇవ్వాలని కోరారు . పాలక మండలిలో ఫెడరేషన్ను ఏర్పాటు చేసి, బడ్జెట్ ను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షులుగా రామలింగ చారి, లింగయ్య, సహాయ కార్యదర్శిలుగా పెద్దగోని నరసింహ, సాగర్ల మల్లేష్, ధనుంజయ్, కోశాధికారిగా యాస రాణి శీను తో పాటు 15 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ నిలుపుదల చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం గణేష్ పహాడ్ గ్రామం వద్దగల పెన్నా సిమెంట్ పరిశ్రమ గనుల విస్తరణ సున్నపురాయి ఉత్పత్తి పెంపు పై ఈనెల 12న చేపడుతున్న ప్రజాభిప్రాయ సేకరణను నిలుపుదల చేయాలని కోరుతూ సోమవారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు దామరచర్ల సిపిఐ మండల కార్యదర్శి దీరావత్ లింగానాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజాభిప్రాయ సేకరణను ప్రజలు ముక్తకండంతో ఖండించాలన్నారు. ప్లాంటు నిర్మాణం కోసం 354 హెక్టార్ల భూమిలో గల సున్నపురాయిని తవ్వి సిమెంట్‌గా మార్చేందుకు కలెక్టర్ ప్రతిపాదించారన్నారు. పెరుగుతున్న కాలుష్యం వల్ల ఆ ప్రాంత ప్రజలు. పశుపక్షాదులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రజాభిప్రాయ సేకరణను నిలుపుదల చేసి ప్లాంటు ఏర్పాటును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఊదర నాగరాజుకు అశ్రునివాళి

మిర్యాలగూడ రూరల్ : బీసీ నేత ఊదర నాగరాజుకు అశ్రు నివాళి అర్పిస్తున్నట్టు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళధనుంజయ నాయుడు తెలిపారు. సోమవారం మిర్యాలగూడలో జరిగిన నాగరాజు సంతాప సమావేశానికి హాజరైన మాట్లాడుతూ బీసీ ఉద్యమంలోనూ ఆ తర్వాత జరిగిన సిపిఐ పార్టీ ఉద్యమంలోనూ అత్యంత చురుకైనపాత్ర పోషించిన ఉదరనాగరాజు మరణం బీసీ ఉద్యమం కు తీరని లోటు అని, దేశంలో రాష్ట్రంలోరాజ్యాధికారం సాధించిన నాడే బీసీ నాయకుడు ఉదరనాగరాజుకు ఇచ్చే ఘన నివాళి అని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకుడు చిలక రాజు శ్రీను, కార్మిక సంఘం నాయకుడు ఊదర వెంకన్న, యువజన సమాఖ్య నాయకుడు పరికే భరత్, బీసీ విద్యార్థి నాయకుడు కొమర్రాజు వెంకట్ పాల్గొన్నారు.

టీఆర్‌జీఎస్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులుగా లాలు, రమేష్ నాయక్

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులుగా రమావత్ లాలునాయక్,రమావత్ రమేష్ నాయక్ లను సఏకీగ్రీవంగా ఎంపిక చేశారు.ఈనెల 10వ తారీఖున తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఆవిర్భాసభలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దిరావత్ రవి నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రామవత్ నరేష్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ జవహర్ నాయక్ వారిని నియమించడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గిరిజనుల సమస్యలపై అనునిత్యం అధ్యయనం చేసి సమస్యలను పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులు అమలు కాక ఇప్పటికీ గిరిజనులు పేదరికంలోనే ఉన్నారని అన్నారు. మా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

దివిస్ లేబరేటరీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని గుండ్రంపల్లి గ్రామ జెడ్పీహెచ్ఎస్, ప్రాథక పాఠవాశాలల విద్యార్థులకు సోమవారం దివీస్ లేబరేటరీస్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీ జయంత్ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసులు, వెంకట్రావు, రాంరెడ్డి, దివిస్ ప్రతినిధులు ఎస్ సాయి కృష్ణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-త్రిపురారం

మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ పత్యానాయక్, అసిస్టెంట్ రిజిస్టర్ ఎం మురళీ తో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం తీసుకొచ్చేటప్పుడు 17శాతం తేమ ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ధాన్యం ఎగుమతి అయిన ఐదు రోజులలో రైతు అకౌంట్లో డబ్బులు జమవుతాయని, గంట తర్వాత బోనస్ రూ.500 కూడా జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్‌జయరాం నాయక్, డైరెక్టర్లు సైదులు గాసిరాం ,సిబ్బంది సైదయ్య పాల్గొన్నారు.

కబడ్డీ అండర్ 14 జాతీయస్థాయికి ఎంపిక

నవతెలంగాణ-గుడిపల్లి

మండలంలోని జి.భీమనపల్లి గ్రామానికి చెందిన సింగం జోసెఫ్ నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ మాదాపూర్ లో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయిలో నల్లగొండ జిల్లా జట్టు తరపున ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి తెలంగాణ టీంకు ఎంపిక అయ్యాడు. అతను హాలియా జెడ్పీహెచ్ఎస్‌లో 9వ తరగతి చదువుతున్నారు. చిన్నప్పటి నుంచే గ్రామంలో ఉన్న కబడ్డీ క్రీడాకారుల దగ్గర సన్నిహితంగా ఉండి కబడ్డీ అంటే చాలా మక్కువ పెంచుకున్నాడు. తర్వాత అనుమలలో ఒక కబడ్డీ క్లబ్ లో చేరి కోచ్ రామన్న దగ్గర ఆటలోని మెళుకువలు నేర్చుకున్నాడు. ఇతను మండల స్థాయి నుంచి జాతీయస్థాయికి ఎదగడం చాలా సంతోషకరమని కుటుంబీకులు, స్నేహితులు గర్వపడుతున్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-క్లాక్‌టవర్



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వలిగొండ మూసీ పర్యటనకు వచ్చిన సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో సోమవారం ఎంజీయూ యూనివర్సిటీ ఎదుట దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్ మాట్లాడుతూ 14 ఏండ్లు పోరాడి తెలంగాణ సాధించిన కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షుడు వాడపల్లి నవీన్, జెట్టి శివప్రసాద్, వల్లమల్ల సూర్యప్రకాశ్, చేదుబుద్ది రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలోకి సబ్ కోర్టు

నవతెలంగాణ-కోదాడటౌన్



కోదాడ నూతన కోర్టు భవనం పూర్తయ్యేంతవరకు తాత్కాలికంగా రెండు సంవత్సరాలపాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కార్యకలాపాలు కోదాడ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిం చనున్నారు. కాగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ గోవర్ధన్ రెడ్డి సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జి భవ్యాలతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న భవనం ఇరుకుగా మారి వర్షం వస్తే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ఈ భవనంలోకి మార్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు దేవ బత్తిని నాగార్జున, ఎలక సుధాకర్ రెడ్డి,సిలువేరు వెంకటేశ్వర్లు, శరత్ బాబు,ఈదుల కృష్ణయ్య, ఉయ్యాల నరసయ్య,సీతారామరాజు, బండి వీరభద్రం,అబ్దుల్ రహీం,కడారు వెంకటేశ్వర్లు,శ్రీధర్, హేమలత, నవీన్, హుస్సేన్,మంద వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణతో డెయిరీ ఉత్పత్తి పెరుగుదల

జిల్లా పశువైద్య, సంవర్ధక అధికారి శ్రీనివాసరావు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

గాలికుంటు వ్యాధి నివారణతో డెయిరీ ఉత్పత్తి పెరుగుదల అవుతుందని జిల్లా పశువైద్య, సంవర్ధక అధికారి శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువైద్య మరియు పశుసంవర్ధకశాఖ వారి సహకారంతో సోమవారం పశుగర్భస్థ వ్యాధి చికిత్స శిబిరం మరియు గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ శిబిరంలో 28 ఎదకురాని, 18 ఎదకు వచ్చి గర్భం దాల్చని పశువులని నిపుణులు అయిన పశువైద్యులచే పరీక్షించి చికిత్స చేయడం జరిగింది. అలాగే 148 పశువులకి గాలికుంటు నివారణ టీకాలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతారం పశు వైద్యాధికారి ఎర్రంశెట్టి కిరణ్ కుమార్, పెన్ పహాడ్ పశు వైద్యాధికారి అనంతుల వెంకన్న, గడ్డిపల్లి పశు వైద్యాధికారిణి జయసుధ, వీఎల్‌ఓ షేక్ సత్తార్, గోపాలమిత్రలు వెంకన్న, మహబూబ్ అలీ, సైదులు, సైదయ్య పాల్గొన్నారు.

పిల్లలమర్రిలో పర్యాటక అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డి సహకారంతో పిల్లలమర్రిలో నానాటికి దినదినాభివృద్ధి చెందుతున్న, కాకతీయులు నిర్మించిన శివాలయాలకు తోడుగా పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ జిల్లా నాయకులు గట్టు శ్రీనివాస్ అన్నారు. శివాలయాల్లో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. నియోజకవర్గంలో ఉండ్రుగొండ కు రెండున్నర కోట్లు, సద్దుల చెరువు మిని ట్యాంక్ బండ్ కు 5 కోట్లు, పిల్లలమర్రి కి 3 కోట్లతో అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు కాగా పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. ముందుగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీనివాస్ జ్యోతి దంపతులు అర్చకులకు కార్తీక దీపదానాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో బండారు సత్యనారాయణ, పద్మ, ప్రవీణ్, వెంకన్న, ఉదయ్ పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా రామలింగాచారి

నవతెలంగాణ-మర్రిగూడ

చేతి వృత్తి దారుల సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా మండలంలోని తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన సల్లోజు రామలింగా చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించిన చేతివృత్తి దారుల సంఘం సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతి వృత్తిదారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు.కులవృత్తులను ప్రోత్సహించి ఫెడరేషన్ ఏర్పాటు చేసి వృత్తి సంక్షేమం,వృత్తి రక్షణ కోసం ముడి సరుకులను కొనుగోలు చేసుకోవడానికి ప్రభుత్వం చేతి వృత్తుదారులకు ఆర్థిక సహాయంతో పాటు,ఉచిత విద్యుత్తును సరఫరా చేయాలన్నారు.వృత్తుల వారిగా మార్కెట్ సౌకర్యంతో పాటు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవడానికి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉచిత శిక్షణ ఇప్పించాలని,అర్హులైన వారికి అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వే బ్రిడ్జిల్లో లీగల్ మెట్రాలజీ అధికారుల తనిఖీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం లోని యాద్గారిపల్లిలో రైస్ మిల్లుల్లో సోమవారం సాయంత్రం జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో వే బ్రిడ్జి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ కృష్ణ మిల్లులో వే బ్రిడ్జిలో పది టన్నులకు గాను 20 కిలోల తేడా ఉండడంతో 75 వేల రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు.

ప్రజాపాలనలో పథకాల అమలుకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

- మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ ప్రజా పాలనలో పథకాల అమలుపై చిత్తశుద్ధి లేదని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆలేరు మండల కేంద్రంలో సోమవారం అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల హామీలైన ఉచిత విద్యుత్, మహిళలకు పెన్షన్, రైతు రుణమాఫీ, రైతుబంధు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. మంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెబుతున్న మాటలకు పొంతన లేకుండా పోయిందన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై వివరణ కోరగా, పది నెలల కాలంలో పూర్తి చేస్తామన్న అంశం ఉత్తిదే అయిందన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సమగ్ర సర్వే విజయవంతంగా పూర్తి చేసి ప్రపంచ రికార్డు నెలకొల్పాడని గుర్తు చేశారు. కులగణన పేరుతో సమగ్ర సర్వే చేపట్టిన ప్రభుత్వం, దానిలో మార్గదర్శకాలు సక్రమంగా చేపట్టలేదని చెప్పారు.సర్వే పేరుతో విద్యార్థుల, యువత, ఆధార్, బ్యాంకు ఇతర వ్యక్తిగత వివరాలు అడుగుతున్నారన్నారు. సమగ్ర సర్వేలో ముస్లిం, మైనార్టీ, విశ్వబ్రాహ్మణ, శిల్పులకు, కంచర, బుడిగ జంగాల ఇతర వర్గాలకు చెందిన వివరాలు పొందు పరచలేదన్నారు. కులగణన పై ప్రజలకు ఆసక్తి లేదని చెప్పారు. సర్వే పై ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశంగౌడ్, గాదెపాక నాగరాజు,కొరుకొప్పుల కిష్టయ్య, కోటగిరి పాండరి, పత్తి వెంకటేష్, జమాల్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో పర్యటించిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం జైకేసారం, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల సమస్యలను తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో డాక్టర్ లక్ష్మణ్‌తో రైతులు మాట్లాడుతూ గత నెల రోజులుగా తమ ధాన్యాన్ని కొనుగోలు చేయటం లేదని, కొనుగోలు చేయడానికి చాలా కొర్రీలు పెడుతున్నారని వివరించారు. స్పందించిన లక్ష్మణ్ కలెక్టర్‌తో చరవాణి ద్వారా సంప్రదించి రైతుల సమస్యలను వివరించారు. తక్షణమే స్పందించిన ప్రభుత్వ అధికారులు కొంతమంది రైతుల యొక్క ధాన్యాన్ని కాంటాలు వేయించారు. తెలంగాణ ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని,పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని,రైతు భరోసా ఇంకా ఇవ్వలేదని,క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వడం మరిచిపోయారని ప్రభుత్వంపై దుయ్యబట్టారు. తేమ పేరుతో రైతులను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని, తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కాకుండా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తే రైతుల యొక్క సమస్యలు తెలుస్తాయని చెప్పారు.ఇప్పటికైనా ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాధగోని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బండారు ప్రసాద్, గుండగోని భరత్‌గౌడ్,దోనూరువీరారెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, కిసాన్ మోర్చా యాదాద్రిజిల్లా అధ్యక్షులు ఫకీరు రాజేందర్‌రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, పోతపాక సాంబయ్య, పోతేపాక లింగస్వామి, బీజేపీ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మునగాల అమరేందర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

నవంబర్ సదరం క్యాంపు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నవంబర్ 2024 నెలలో చెరువు సదరన్ క్యాంపుకు గతంలో స్లాట్ బుక్ చేసుకున్న వారు క్యాంపు తేదీలకు అనుగుణంగా కేటగిరీల వారిగా పరీక్షలు చేయించుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి వికలాంగులను కోరారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి మెసేజ్ వస్తుందని ఆ మెసేజ్ వచ్చిన ప్రకారం సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు. మోకాలు నొప్పులు, వంటి నొప్పులు, ముసలితనంతో బాధపడుతున్నవారు, గుండె కిడ్నీ, లివర్, క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, బ్లడ్ క్యాన్సర్, దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారు సదరన్ క్యాంపుకు దరఖాస్తు చేసుకోవద్దని సూచించారు.క్యాంపు తేదీలు … నవంబర్ 13న ఆర్థోపెడిక్ శరీరక లోపం 70 స్లాట్, కంటి లోపం కొత్తవి 0, నవంబర్ 20వ తేదీన ఆర్థోపెడిక్ శరీరక లోపం 70, కంటిలోపం కొత్తవి 0, నవంబర్ 22వ తేదీన ఆర్థోపెడిక్ శరీరకలోపం 70, కంటి లోపం కొత్తవి 0, నవంబర్ 25వ ఆర్థోపెడిక్ శరీరక లోపం 70 స్లాట్స్ , కంటి లోపం కొత్తవి 0, నవంబర్ 27వ తేదీ ఆర్థోపెడిక్ శరీరక లోపం 0, కంటి లోపం కొత్తవి 40 స్లాట్స్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కాగా గతంలో దరఖాస్తు చేసుకున్న వారు ఏరియా హాస్పిటల్‌కు ధ్రువీకరణ పత్రాలతో అనగా ఆధార్‌కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,డాక్టర్ రిపోర్టులు తీసుకొని సదరం క్యాంపునకు హాజరుకావాలని కోరారు. హాజరైన వారిని డాక్టర్లు పరీక్షించి, వికలత్వ శాతాన్ని నిర్ధారించిన తర్వాత సదరన్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని , ఒకవేళ డాక్టర్ అందుబాటులో లేకుంటే ఆరోజు జరిగే సదరన్ క్యాంపు రద్దు చేయబడుతుందని తెలిపారు.

కుటుంబసర్వేకు ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-గుండాల

ప్రభుత్వం చేపడు తున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మండల ప్రత్యేకాధికారి డి.విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు.మండలంలోని అంబాల గ్రామంలో చేపడుతున్న సర్వేను ఆయన పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను సిబ్బంది పకడ్బందీగా చేపట్టాలన్నారు.అధికారులు అడిగే ప్రశ్నలకు కుటుంబ సభ్యులు తప్పులేకుండా సమాచారం అందించాలన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి ఎండి జానీ గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌటె లక్ష్మణ్ అంత్యక్రియలకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల జస్వంత్, ఎండి ఉస్మాన్, ఎండి కలీం,పూస రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటె ప్రశాంత్ ,గౌటె కృష్ణ, పిశుక కిరణ్, దోమల ఆంజనేయులు, గౌటె భాస్కర్, గౌటె అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

బదిలీపై వచ్చిన భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డికి గిరిజన నాయకులు శాలువాలతో సోమవారం ఘనంగా సత్కరించారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవోలు కలిసి సత్కరించిన సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తుర్కపల్లి మండల పరిధిలోని చోక్లనాయక్ తండా వాసులు ప్రాజెక్టులో భూమి కోల్పోయిన భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని విన్నవించుకున్నారు.జిల్లాలో తుర్కపల్లి మండలం గిరిజనులు నిరుపేద కుటుంబాలు ఉన్నాయని తెలిపారు.సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తుర్కపల్లి మండలఅధ్యక్షులు బానోతు చత్రునాయక్, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ రాజేష్ నాయక్,చొక్లనాయక్‌తండా మాజీ సర్పంచ్ భూక్యా రామోజీనాయక్, మోతీరాంతండా మాజీ సర్పంచ్ బానోతు బిచ్చునాయక్, బానోత్ భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

తండ్రి నరికి చంపిన తనయుడు..

నవతెలంగాణ-మునుగోడు

కన్న తండ్రిని అత్యంత కిరాతకంగా నరికి చంపిన ఘటన మునుగోడు మండలంలోని చొల్లేడు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది . పోలీసు , స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ..చొల్లేడు గ్రామానికి చెందిన కట్కూరి రామచంద్రం (55) కు నలుగురు కుమారులు .పెద్ద కుమారుడు కట్కూరి నరసింహ కు తండ్రికి గత కొన్ని రోజులుగా కుటుంబ తగాదాలు నడుస్తున్నాయి. తండ్రి తిడుతున్నాడని నేపంతో కొడుకు తండ్రిపై గొడ్డలితో మెడపై నరకడంతో అక్కడికక్కడే రామచంద్ర మృతి చెందారు . విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని నరసింహను అదుపులోకి తీసుకున్నారు . కుటుంబ సభ్యులు ఇచ్చే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని ఎస్సై చందా వెంకటేశ్వర్లు తెలిపారు.

కలెక్టర్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ ఐఏఎస్ పై రైతుల పేరుతో కొంతమంది దాడి పాల్పడినటువంటి వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారికి తగిన బుద్ధి చెప్పాలని టీజీఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు ఆర్.జై హింద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్నటువంటి కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ పై కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి శ్రీ వెంకట్ రెడ్డిపై దాడి జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని అధికారులపై దాడికి పాల్పడినటువంటి వారు ఎంతటి వారైనా సరే విడిచిపెట్టకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కోరారు.

వినూతన రీతిలో ఇంగ్లీష్ క్విజ్

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలంలోని ఏపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినూత్న రీతిలో ఇంగ్లీష్ భాషలో క్విజ్ పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు భాసిత్ తెలిపారు. అన్ని పాఠశాలల్లో ఇంగ్లీష్ భాషపై పట్టు రావాలనే ఉద్దేశంతో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఒకాబులరీ ప్రోగ్రామ్ నిర్వహించాలని ఆదేశించడంతో అన్ని పాఠశాలలో ఈ కార్యక్రమం సాగుతున్నట్లు తెలిపారు. విజేతలు అయినటువంటి విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాసిత్ తో పాటు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పబ్బతి వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, ఉపాధ్యాయులు రమణ, వేణు, పుష్పకుమారి, విజయ్ కుమార్, రవి ,వెంకటేష్, నగేష్, పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు పెరటి కోడిపిల్లలు పంపిణీ

నవతెలంగాణ-కట్టంగూర్

ఇందిర మహిళా శక్తి కార్యక్రమం కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పెరటి కోడి పిల్లలు ఎంపీడీవో జ్ఞానప్రకాష్ పంపిణీ చేశారు. ఐటిపాముల, బొల్లెపల్లి, ఈ దులూరు, ముత్యాలమ్మ గూడెం, మునుకుంట్ల, మరియు పరడా గ్రామాలకు చెందిన మహిళలకు 1000 కోడి పిల్లలు అందించారు కార్యక్రమంలో ఎంపీఓ చలపతి, ఏపిఎం కస్పరాజు సైదులు, సీసీలు కారింగు శంకర్, వెంకన్న , మల్లీశ్వరి, మండల సమాఖ్య అధ్యక్షురాలు చైతన్య, ఇందిరా శాంతి ఉన్నారు.

బోడంగిపర్తి లో సర్వేను పరిశీలించిన ఎంఈఓ

నవతెలంగాణ - చండూరు

మండలంలోని బోడంగి పర్తి గ్రామపంచాయతీలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కులగణన సంబంధించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి సర్వేను సోమవారం పరిశీలించారు. ఈ సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇంటి యాజమానుల నుండి వాస్తవమైన సమాచారము సర్వే ఫారంలో ఉన్నటువంటి ప్రశ్నలకు అనుగుణంగా అన్ని వివరాలు జాగ్రత్తగా సేకరించి తప్పులు లేకుండా నమోదు చేయాలని ఎనిమరేటర్లకు సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

కన్నుల పండుగగా దేవాలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కన ఉన్న అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట జరిపి ఏడాది పూర్తయిన సందర్భంగా మొదటి వార్షికోత్సవ వేడుకలు కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో వేద పండితులు వంగిపురం పవన్ కుమార్ ఆచార్యులు బృందంచే భారీగా తరలివచ్చిన భక్తుల మధ్య కనుల పండువగ నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణాన్ని జరిపారు.

ఘనంగా సుంకరి విజయ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ జిల్లా నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్ధన్ కుమారుడు సుంకరి విజయ్ పుట్టినరోజు వేడుకలను సోమవారం వారి నివాసంలో కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్సిపాలిటీ చైర్మన్ చాగంటి రాములు, కందుకూరి లక్ష్మయ్య, కౌన్సిలర్ భాస్కర్ నాయక్, హీరూ నాయక్ పాల్గొన్నారు.

బెంచీలు,కుర్చీలు పంపిణీ

నవతెలంగాణ - నాంపల్లి



మండలంలోని పస్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం కస్తూరి ఫౌండేషన్ వారు సోమవారం బెంచీలు, కుర్చీలు, నోట్ బుక్స్, డిక్షనరీలు, ఇంగ్లీష్ గ్రామర్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మెన్ కస్తూరి శ్రీచరణ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకి సేవ చేయడమే ఫౌండేషన్ లక్ష్యం అని అన్నారు. అనంతరం ఆయన్ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లికార్జున్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నక్క యుగేందర్, కస్తూరి ఫౌండేషన్ సభ్యులు నవీన్ రెడ్డి, మహేష్, నాంపల్లి సతీష్, పొలగోని శ్రీకాంత్, శ్రీకాంత్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి రైతులు ధాన్యం విక్రయించేందుకు టోకెన్లు

- రోజుకి 3 వేల అందజేయనున్న టోకెన్లు
- మద్దతు ధరకు తక్కువగా ధాన్యం కొంటే మిల్లు సీజ్
- రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు
- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి



నవతెలంగాణ-మిర్యాలగూడ

వానాకాలం రైతులు పండించినధాన్యం రైస్ మిల్లుల వద్ద సాఫీగా విక్రయించేందుకుగాను టోకెన్ విధానాన్ని ఈనెల 13 నుండి అమలు చేయనున్నట్టు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెం పాటి సోమవారం రాత్రి విలేఖరులకు తెలిపారు. సబ్ కలెక్టరేట్ కార్యాలయ చాంబర్లో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు దాన్యం ట్రాక్టర్ పెద్ద సంఖ్యలో రైస్ మిల్లుల వద్దకు తరలి వచ్చి రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో టోకెన్ల ప్రక్రియ ప్రారంభిస్తున్నామన్నారు. రైస్ మిల్లర్స్ కు ప్రతిరోజు 3000 వేల ట్రాక్టర్ల ధాన్యం కొలుగోలు కెపాసిటీ ఉన్నందున ప్రతిరోజు 3 వేల ట్రాక్టర్ల ధాన్యంకుసంబంధించిన టోకెన్లను జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 12న టోకెన్లను సంబంధిత మండల వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ అధికారులు పట్టాదారు పాసుపుస్తకాల జిరాక్స్ సమర్పించి టోకెన్ పొందాలని సూచించారు. టోకెన్లు ప్రతిరోజు 1200 సూర్యాపేట జిల్లా కోదాడ హుజూర్నగర్ తదితర ప్రాంతాలకు చెందిన రైతులకు అందజేయనున్నామని తెలిపారు.1800 టోకెన్లను మిర్యాలగూడ పరిసర, ఆయకట్టు ప్రాంతాల రైతులకు అందజేస్తామని సబ్ కలెక్టర్ తెలిపారు. టోకెన్లు కలిగిన రైతులు మాత్రమే డాక్టర్లను రైస్ మిల్లుల వద్దకు తీసుకువచ్చేందుకు వీలుగా రెండు చెక్పోస్టులను ఏర్పాటు చేసినట్లు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తెలిపారు. వేములపల్లి మండలం ఆమనగల్, అవంతిపురం వద్ద చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యానికి రైస్ మిల్లర్లు మద్దతు ధర కన్నా తక్కువగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తే అట్టి రైస్ మిల్ ను సీజ్ చేస్తామని వారిపై చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ హెచ్చరించారు. మిల్లర్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కింటాకు 2320 రూపాయలకు తక్కువ కాకుండా మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ప్రతిరోజు రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీలు చేసి మద్దతు ధర విషయంలో రైతుల ద్వారా తెలుసుకుంటామన్నారు.ఈ సమావేశంలో తహసిల్దార్ హరిబాబు పాల్గొన్నారు.

విద్యను ప్రజల హక్కుగా మలిచిన ఆజాద్

కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వ విద్యను ప్రజల హక్కుగా మలిచింది భారతరత్న గ్రహీత మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. సోమవారం పట్టణంలోని బాయ్స్ హైస్కూల్ నందు జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టేట్ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. విద్యార్థులు వారి ఆశయాల సాధనకై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జాకీర్ కార్యదర్శి అబ్దుల్ గఫార్,ఖాజా మియా, ఖన్నం సాహెబ్,జబ్బార్, ముక్తార్, శ్రీనివాస్‌రెడ్డి, బడుగుల సైదులు, పాండురంగ చారి, బ్రహ్మచారి, దేవరాజ్, బ్రహ్మానందం, రామకృష్ణ, రవి, జానకి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: స్వతంత్ర భారత మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి భారతరత్న గ్రహీత డాక్టర్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ స్ఫూర్తితో విద్యార్థులు విద్యలో రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మైనారిటీ పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ ఉమా రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మైనారిటీ కళాశాలలో డాక్టర్ మౌలానా అబుల్ కలాం జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని విద్యలో రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా మత గురువు అబ్దుల్ ఆహాద్, మైనార్టీ నాయకులు ఎండి నసీరుద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు రాంబాబు, రవి, లక్ష్మణ్, భాస్కర్, శ్యామలత, సిరాజ్, భాను, జబీనా పాల్గొన్నారు.



బోడంగిపర్తిలో ఘనంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ -చండూరు

శ్రీశ్రీశ్రీ అలివేలుమంగా సమేత శ్రీ వెంకశ్వరస్వామి వారి 21వ ఎక వింశంతి బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగా వైభంగా జరిగాయి. ఈ సందర్భంగా మంచికంటి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ మంచికంటి వెంకటరమణ మాట్లాడుతూ బోడంగిపర్తి గ్రామంలో కొలువైన వెంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహొత్సవము ఘనంగా నిర్వహించామన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చారని స్వామి వారి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసిన భక్తులకు ధన్యావాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల పోరాటపటిమను ఆదర్శంగా తీసుకోవాలి

- ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్

నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



స్వాతంత్ర్య సమరయోధుల పోరాటపటిమను, వారి నిస్వార్థ సేవను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులంతా దేశ సేవ చేయాలని ఎం జి యూనివర్సిటీ ఉప పకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ పేర్కొన్నారు.మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో స్వతంత్ర సమరయోధుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా సోమవారం జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల పోరాటపటిమను, వారి నిస్వార్థ సేవను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులంతా దేశ సేవ చేయాలని సూచించారు. ఆధునిక కాలంలో జాతీయ నాయకులను కొన్ని వర్గాలకు పరిమితం చేసి చూడడం బాధాకరం. వారి నిస్వార్థమైన సేవను లౌకిక విధమైన భావాలను ప్రజలందరూ అందిపుచ్చుకొని స్నేహభావంతో మెలగాలని ఆకాంక్షించారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ కులమతాలకు అతీతంగా జాతీయ సమైక్యతకు కృషిచేసిన గొప్ప విద్వాంసుడుగా కొనియాడారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ అల్వాల రవి మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో ప్రజలందరూ కులమతాలకు అతీతంగా పాల్గొనడంలో ఆజాద్ సేవలు ఆదర్శమని కొనియాడారు. ఇలాంటి గొప్ప నాయకుని ఆదర్శాలతో ఈనాడు విద్యారంగం ఎంతో పురాతమిస్తుందని ఆయన వివరించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సభకు విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మద్దిలేటి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల జాతీయ సేవా పథకం ఆఫీసర్స్ డాక్టర్ ఒగ్గు సైదులు డాక్టర్ ఆనంద్ మరియు కామర్స్ కళాశాల జాతీయ సేవా పథకం ఆఫీసర్ నీలకంఠం శేఖర్ , హరికృష్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.